సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
Telangana
తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం 02 సెప్టెంబర్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 246
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM




## ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా

పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు
మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు

పాట్నా,సెప్టెంబర్1(సాక్ష్యం): ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు

మిగతా 2 లో..



## అలయ్ బలయ్‌కు ముర్మును ఆహ్వానించిన దత్తన్న

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(సాక్ష్యం): రాష్ట్రపతి ద్రౌపది ముర్మును హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ రాష్ట్రపతి భవన్‌లో కలిశారు. విజయదశమి సందర్భంగా అక్టోబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్

మిగతా 2 లో..



# పరస్పర అవగాహనతో ముందుకు..

- భారత్, రష్యాలది బలమైన స్నేహం
- షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ
- షాంఘై సదస్సులో అరుదైన ఘట్టం
- ఒకే కారులో పుతిన్‌తో మోడీ ప్రయాణం
- పుతిన్ మోడీ పరస్పర ఆలింగనం

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(సాక్ష్యం): ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్–రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు– పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని

మిగతా 2 లో..

# 9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్



- స్థానికతపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు
- ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మినహాయింపు
- జీఓ నెంబర్ 33కి సుప్రీం పూర్తి స్థాయి మద్దతు

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(సాక్ష్యం): స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత

మిగతా 2 లో..

## మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

- ఎగువన వర్షాలతో భారీగా వరదలు
- అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష
- అప్రమత్తంగా ఉండాలని ఆదేశం


File Photo

హైదరాబాద్,సెప్టెంబర్1(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేంవత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా

మిగతా 2 లో..

# బీసీ బిల్లుకు మండలి ఆమోదం

- ఆమోదం పొందిన నాలుగు బిల్లులు
- బీఆర్ఎస్ నిరసనల మధ్య ముగిసిన మండలి
- బీసీ బిల్లుకు ఆమోదం తెలపండి
- గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు
- బీసీబిల్లు అసెంబ్లీ ఆమోదంపై గవర్నర్‌కు వివరణ



హైదరాబాద్,సెప్టెంబర్1(సాక్ష్యం): తెలంగాణ శాసనమండలిలో సోమవారం బీఆర్ఎస్ సభ్యుల గందరగోళం నడుమ నాలుగు బిల్లులను మండలి ఆమోదించింది. ఆ తరవాత నిరవధికంగా వాయిదా పడింది. మొదటగా బీసీ బిల్లుపై చర్చించి ఆమోదం తెలిపింది. ఆ తర్వాత పంచాయతీరాజ్ చట్టసవరణ, పురపాలక సంఘాల చట్టసవరణ, అల్లోపతిక్ ప్రైవేటు– వైద్య సంరక్షణ సంస్థల చట్టం రద్దు బిల్లులకు శాసనమండలి ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్ సభ్యుల నిరసనల మధ్యనే మండలిలో నాలుగు బిల్లులు ఆమోదం పొందాయి.
అసెంబ్లీలోకాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకి అప్పగిస్తూ అసెంబ్లీ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శాసన మండలిలో బీఆర్ఎస్ సభ్యులు గందరగోళం సృష్టించారు. చైర్మన్ పోడియం దగ్గర బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో శాసనమండలిలో కొంత గందరగోళ వాతావరణం నెలకొంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక పేపర్లు చింపి మండలి చైర్మన్‌పై బీఆర్ఎస్

మిగతా 2 లో..

## ప్రభుత్వాన్ని ఆదేశించలేం

హైకోర్టులో మరోమారు కేసీఆర్‌కు చుక్కెదురు
సీబీఐ విచారణ జరపకుండా ఆపలేమన్న కోర్టు



హైదరాబాద్,సెప్టెంబర్1(సాక్ష్యం): హైకోర్టులో కెసిఆర్,హరీష్ రావులకు మరోమారు చుక్కెదురయ్యింది. కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఆపాలని ప్రభుత్వాన్ని ఆదేశించలేమని తెలంగాణ హైకోర్టు తెలిపింది. కాళేశ్వరం నివేదికపై హైకోర్టులో కేసీఆర్, హరీశ్ మరోసారి మెన్షన్ చేశారు .

మిగతా 2 లో..

## సీబీఐ విచారణకు భయపడేది లేదు

- రాహుల్ వద్దన్న సీబిఐ రేవంత్‌కు ముద్దు
- ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు
- గోదావరి జలాలపై బాబుతో కలసి కుట్ర
- మీడియాతో రేవంత్‌పై మండిపాటు
- శాసనమండలిలో బీఆర్ఎస్ ఆందోళన

హైదరాబాద్,సెప్టెంబర్1(సాక్ష్యం): కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికను ఆదివారం ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వ, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈ కేసును సిబిఐకి అప్పగిస్తామని అన్నారు. అయితే ఈ విషయంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ మండిపడ్డారు . 'ఎక్స్' వేదికగా ఆయన సిఎం రవంత్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సెటర్లు వేశారు. తెలంగాణలో కరెన్సీ మేనేజర్(సిఎం) కాళేశ్వరం



మిగతా 3 లో..

# ప్రమాదంలో భారత ఎన్నికల ప్రక్రియ

- ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ
- నేను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదు
- జస్టిస్ సుదర్శన్ రెడ్డి హెచ్చరిక
- గతంలో తన తీర్పులను సమర్థించుకున్న జస్టిస్

హైదరాబాద్,సెప్టెంబర్1(సాక్ష్యం): భారతదేశంలో ఎన్నికల పక్రియ ప్రమాదంలో పడబోతోందని ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ అని ఉద్ఘాటించారు. సోమవారం తాజ్ కృష్ణాలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. తాను ఇండియా కూటమి అభ్యర్థిని కాదని.. ప్రతిపక్షాల అభ్యర్థినని సుదర్శన్ రెడ్డి నొక్కిచెప్పారు. తాను ఏ పార్టీ సభ్యత్వం స్వీకరించనని స్పష్టం చేశారు.

మిగతా 3 లో..





## అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం

విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత
మరో 1500మంది వరకు క్షతగాత్రులు

కాబూల్,సెప్టెంబర్1(సాక్ష్యం): అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు– ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్గానిస్థాన్ వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు– తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు– వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం

మిగతా 2 లో..

## కేసీఆర్‌తో అగ్రనాయకుల మంతనాలు

కాళేశ్వరంపై సీబీఐ విచారణపై చర్చ
కవిత వ్యాఖ్యలపైనా చర్చ జరిగినట్లు సమాచాం
కవిత పీఆర్‌వోకు బాధ్యతల నుండి ఉద్వాసన
బీఆర్ఎస్ సోషల్ మీడియా నుంచి తొలగింపు

హైదరాబాద్,సెప్టెంబర్1(సాక్ష్యం): ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు బీఆర్ఎస్ నేతలు క్యూ కడుతున్నారు. కవిత చేసిన వ్యాఖ్యలపై.. చర్చించనున్నట్లు– సమాచారం. మరోవైపు సిబిఐ విచారణకు

మిగతా 3 లో..



## కాళేశ్వరం కుట్రల వెనుక ప్రధాన సూత్రధారి హరీష్‌రావు

- కేసీఆర్ వెనుక గోతులు తవ్వేది ఆ ఇద్దరే..
- హరీష్‌రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు
- కేసీఆర్‌ను అడ్డంపెట్టుకుని భారీగా ఆస్తులు కూడబెట్టారు
- వారి ఇద్దరి వెనక సీఎం రేవంత్ హస్తం ఉంది
- బిహార్ కోసం తెలంగాణ బిడ్డలను బలిచేస్తున్న రేవంత్
- మరోమారు ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,సెప్టెంబర్1(సాక్ష్యం): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు.కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు– చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు– రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు.

మిగతా 3 లో..

# సంపాదకీయం

## అవినీతి నిర్ణయాలపై నిగ్గు తేల్చాల్సిందే !

కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఓరకంగా ఇది 20 నెలల క్రితమే నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. ఆలస్యంగా అయినా అవినీతిపై చర్యలకు సర్కార్ పూనుకుంది. నిజానికి సిబిఐపైన కూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏ కేసులోనూ నిక్కచ్చిగా విచారణ చేయలేకపోతోంది. ఎపిలో వైఎస్ వివేకా హత్య కేసును ఐదేళ్లు దర్యాప్తుచేసినా తేల్చలేకపోయింది. జగన్ అవినీతి వ్యవహారాల్లో కూడా విచారణ జరగాలి. నిజానికి రాష్ట్ర విబజన తరవాత తెలంగాణ, ఎపిలుఎందుకు అప్పుల్లో కూరుకు పోయాయో, అందుకు ఏయే నిర్ణయాలు అక్రమమో తేల్చి ఆనా టి పాలకులపై ప్రత్యేక విచారణ కమిషన్‌లు వేయాలి. జగన్, కెసిఆర్ పాలనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భవిష్యత్‌లో ఇలాంటి పాలకులు రాకుండా ఉండేలా కఠిన చర్యలకు పూనుకోవాలి. మరోవైపు సిబిఐ వ్యవహా రాల్లో కేంద్రం తలదూర్చడం వల్ల కూడా దాని ప్రతిష్ట మంటకలుస్తోంది. ఇకపోతే రాజకీయ అవినీతి కేసుల విచారణకు సిబిఐ విచారణలు సరిపోవు. లోక్‌పాల్ వ్యవస్థ రావాల్సి ఉంది. దేశంలో రాజకీయ అవినీతి బాగా వేళ్లూను కుంది.రాజకీయ నాయకులు పాలనను పక్కన పెట్టి అవినీతిలో మునిగి తేలుతున్నారు. ఇందుకోసం స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఉండాల్సిందే. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో నిబద్ధతను చాటుకుని సర్వ స్వతంత్ర న్యాయవ్యవస్తకు శ్రీకారం చుట్టాలి. కేవలం రాజకీయ అవినీతిని విచారించేందుకు దీని అవసరం చాలావుంది. ఇకపోతే కాళేశ్వరం నిర్మాణమే పెద్ద డొల్ల. అదికేవలం కమీషన్ల కోసం, కెసిఆర్ తన ఎర్రవల్లి పొలం పారించుకునేందుకు కట్టిన కట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కట్టడం కాదు. నిపుణుల సూచనలు బేఖాతర్ చేస్తూ కట్టిన కట్టడం అది. అది అవినీతి కట్టడం కాకుంటే...కెసిఆర్ నిజాయితీ పరుడైతే కాళ్వేరం కమిషన్‌ను వ్యతిరేకించరు. హైకోర్టుకు వెళ్లి కమిషన్‌ను రద్దు చేయమని కోరరు. ఆందోళనలు చేయాలని పిలుపునివవ్వరు. దాదాపు పదేళ్లు పాలించిన కెసిఆర్ కుటుంబం తెలంగాణను అప్పులకుప్పగా చేసి కుటుంబపాలనతో భ్రష్టు పట్టించింది. ఈ క్రమంలో దీనిపై సిబిఐ విచారణను స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించడం మంచి నిర్ణయంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్‌ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యమై ఉన్నాయని.. అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి దోచుకున్నవారిని శిక్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో అక్రమాలపై ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్... గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పుపట్టాయి. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషభిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు- ప్రకటించారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. దీంతో తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 25 ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కూడా ఉంది. ఆ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చడం తోనే అవినీతికి తెరలేపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్రానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు తమ ఇష్టాను సారం కట్టడాలను కట్టి డబ్బులు వెనకేసుకోవడం అలవాటుగా చేసుకున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాగే భీమిలి బీచ్‌లో రాజప్రాసాదాలను కట్టుకున్నారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆకృతి, నిర్మాణం, నిర్వహణ అన్నవి ఓదావరి జలాలను ఉపయోగించాలన్న ప్రాతిపదికగా సాగలేదు. ప్రాజెక్టు వైఫల్యంగురించి ఎన్‌డీఎస్‌ఏ ఇప్పటికే తేల్చిచెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను ఎన్‌డీయే రిపోర్టని బిఆర్‌ఎస్ ఎదురుదాడికి దిగింది. ఒకవేళ ఇది అవినీతి ప్రాజెక్ట్ కాకుంటే మేడిగడ్డ కూలిపోవడం ఎందుకు జరిగిందన్నది ప్రశ్న. అలాగే దీనితో ఉపయోగం లేదని తేలింది కూడా. ఇది ఉపయోగకర ప్రాజెక్ట్ అయితే ఎందుకు బిఆర్‌ఎస్ తప్పుడు విధానాలతో ఎదురుదాడికి దిగుతుందో చెప్పలేకపోతోంది. మొత్తంగా గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయి. దీనిపై విచారణ చేయించి లోపాలు ఎత్తిచూపిస్తే అడ్డుకుంటున్న తీరు బిఆర్‌ఎస్ అవినీతిని తేటతెల్లం చేస్తోంది. పిసి ఘోష్ కమిషన్ నివేదికలో ఏమైనా లోపాలుంటే వాటిని ప్రస్తావించ కుండా జస్టిస్ ఘోష్‌పై విమర్శలు చేయడం బిఆర్‌ఎస్ నేతల కక్కుర్తి రాజకీయం తప్ప మరోటి కాదు. నిజానికి తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించుకునేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అక్కడ ప్రాజెక్టు నిర్మించుకోవచ్చని వాప్కోస్ చెప్పింది. అక్కడ 205 టీఎంసీల లభ్యత ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇవేమీ కాదని... మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టి మూడు లిఫ్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నివేదిక ఇవ్వాలని ఆ సంస్థను అడిగారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారు. ప్రాణహిత కాదని చేపట్టిన కాళేశ్వరంతో మూడు బ్యారేజీల నిర్మాణంతో విద్యుత్తు వినియోగం 3వేల మెగావాట్ల నుంచి 8,450 మెగావాట్లకు పెరిగింది రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం.. కాళేశ్వరం రీడిజైన్ కారణంగా రూ.1.47లక్షల కోట్లకు చేరింది. ఇది అవినీతికి పరాకష్ట అని లెక్కలు తెలియ చేస్తున్నాయి. అవినీతిపై ప్రపంచమంతా కోడై కూస్తున్నా కెటిఆర్, మరీస్ రావులు ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ తెచ్చానని డాంబికాలు పలుకుతున్న పెద్ద మనిషి అసంబ్లీకి కరావడం లేదు. జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని.. అందుకే కమిషన్ నివేదిక చెల్లదని కేసీఆర్, హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఇవే నోటీసులిస్తే.. అలా ఇవ్వడం చెల్లదంటూ కూడా కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిజానికి ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన తరవాత విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన కెసిఆర్, జగన్‌లపై ప్రత్యే విచారణ కమిషన్ వేయాలి. వారి పాలన నాటి నిర్ణయాలను సమీక్షించాలి. ఇందుకు బాధ్యులైన ఇరువురు నేతలను, అందుకు సహకరించిన నేతలను, అధికారలును జైళ్లల్లో వేయాలి. ఈ కేసులను త్వరగా తేల్చి సమాజానికి ఓ మంచి సందేశం ఇవ్వాలి.



# బీసీ బిల్లుకు మండలి ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్సీలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీకి సీబీఐ వద్దు.. రేవంత్‌కు సీబీఐ ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి.. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోడియం వద్ద నిరసన వ్యక్తం చేయొద్దని.. వారికి కేటాయించిన స్థానాల్లోనే నిరసన వ్యక్తం చేయాలని గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు. అయితే బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీల నిరసనలతో శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది. శాసనమండలిలో ఆందోళన చేస్తున్న బీఆర్‌ఎస్ సభ్యులపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జై తెలంగాణ నినాదాలు చేసే అర్హత బీఆర్‌ఎస్‌కు లేదని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారతీయ రాష్ట్ర సమితిగా మార్చినప్పుడే తెలంగాణతో టీఆర్‌ఎస్ బంధం తెగిపోయిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రజలను అడుగడుగునా మోసం చేసిన టీఆర్‌ఎస్‌కు తెలంగాణ మాట పలికే అర్హత కోల్పోయిందని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం రాజ్ భవన్‌లో కలిశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతి పత్రం ఇచ్చారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు.అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని చెప్పుకొచ్చారు. సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్‌కి బీసీల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతోందని చెప్పుకొచ్చారు. 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్. కులగణన సర్వేలో కూడా బీఆర్‌ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లకు బీఆర్‌ఎస్ మద్దతు తెలపాలని కోరారు. బీసీ బిల్లు అడ్డుకోవడం ఏం పద్ధతని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్‌ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం చేయడం మంచి పరిణామమని సీపీఐ నేత నారాయణ అన్నారు. మరోవైపు సభలో కాళేశ్వరంపై చర్చ జరుగుతుంటే పదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అసెంబ్లీకి గైర్హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే కేసీఆర్ తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# 9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్



మొదటిపేజీ తరువాయి..

న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటుందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# పరస్పర అవగాహనతో ముందుకు..



మొదటిపేజీ తరువాయి..

ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సాధారణంగా పెద్దపెద్ద సదస్సుల్లో దేశాధినేతలు వేర్వేరు కార్ల కాన్వాయ్‌ల్లో వేదికల వద్దకు చేరుకొంటారు. కానీ, తింజియన్‌లోని షాంఘై సహకార సదస్సులో మాత్రం భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ఒకే కారులో బయల్దేరి వేదిక వద్దకు చేరుకోవడం విశేషం. ఈ విషయాన్ని స్వయంగా ప్రధాని ట్విటర్‌లో పంచుకొన్నారు.ఎస్‌సీవో సదస్సు వేదిక వద్ద ప్రొసీడింగ్స్ ముగిసిన తర్వాత.. అధ్యక్షుడు పుతిన్, నేను కలిసి ఒకే కారులో మా ద్వైపాక్షిక భేటీ-వేదిక వద్దకు చేరుకొన్నాం. ఇద్దరి మధ్య చర్చలు ఎప్పుడూ లోతుగా జరుగుతాయని పేర్కొన్నారు. ఇరు దేశాధినేతల మధ్య నెలకొన్న స్నేహబంధానికి ఈ జర్నీ గుర్తుగా నిలిచింది. షాంఘై సహకార సదస్సుకు పుతిన్ తన వాహన కాన్వాయ్‌ను తీసుకొచ్చారు. దీనిలో ఆయన వాడే ఆరస్ సెనేట్ లిమోసిన్ కూడా ఉంది. దీనికి ప్రత్యేకంగా చైనా డిఎ÷-లొమేటిక్ లైసెన్స్ కేటాయించింది. అమెరికా అధ్యక్షుడు వాడే బీస్ట్‌లా దీనిలో కూడా రష్యా (షశ) అధినేత రక్షణకు చాలా ఫీచర్లను అమర్చారు. ఈ కారు చాలా ఆకర్షణీయంగా రోల్స్ రాయిస్, బెంట్లీ- మోడల్స్‌ను కలిపి తయారుచేసినట్లు అనిపిస్తుంది. అత్యంత విలాసవంతగా ఉన్న ఈ వాహనంలో 4.4లీటర్ వీ8 పెట్రోల్-హైబ్రీడ్ ఇంజిన్ వాడారు. 2018లో పుతిన్ నాలుగోసారి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఇది విధుల్లోకి వచ్చింది. ఇది దాదాపు ఏడు టన్నుల బరువు ఉంటుందని సమాచారం. ఇది తూటా, బాంబు దాడులను తట్టుకోగలదు. వీఆర్-10 బాలిస్టిక్ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న మెటీరియల్‌తో నిర్మించారు. దీనిలో రసాయన దాడి నుంచి అధ్యక్షుడిని రక్షించేందుకు అన్ని ప్రత్యేక సౌకర్యాలున్నాయి. అదనపు ఆక్సిజన్ అందించేందుకు ఏర్పాట్లు- చేశారు. అగ్ని ప్రమాదాలను నివారించే వ్యవస్థ కూడా దీనిలో ఉంది. ఈసందర్భంగా సదస్సుప్రారంభ సమయంలో పుతిన్‌ను ప్రధాని మోదీ ఆత్మీయంగా పలకించారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి ఆలింగనం చేసుకున్నారు. ఆ చిత్రాలను మోదీతన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. పుతిన్‌ను కలవడం ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుందని రాసుకొచ్చారు. ఇక, జిన్‌పింగ్, పుతిన్ తో సంభాషించిన చిత్రాలను కూడా పంచుకున్నారు. 'తియాన్‌జిన్‌లో చర్చలు కొనసాగుతున్నాయి' అని పేర్కొన్నారు.

## ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా

మొదటిపేజీ తరువాయి..

ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు భాజపాకు అనుమతించబోం. అందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటరు అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా 'ఇండియా' కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేద్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర.. 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కి.మీ. మేర కొనసాగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' పక్రియ మొదలు మహిళా, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఓట్ల దొంగతనం ద్వారానే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాని మోడీ ప్రయత్ని స్తున్నారు. ఓటర్ చోరీ చేసే మోడీ కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ఆయన బీజింగ్‌కు కూడా చేరుకున్నారు. కానీ చైనాలో, అమెరికాలో కానీ.. మోడీని ఓటు దొంగ అని.. సింహాసనాన్ని వదిలేయండి అనే అక్కడి ప్రజలు అంటున్నారు అని రాహుల్ అన్నారు. బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ పక్రియపై తాను హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నట్లు- హెచ్చరించారు. మహాత్మాగాంధీని హత్య చేసిన శక్తులే ఇప్పుడు రాజ్యాంగాన్ని హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఏం జరిగినా.. రాజ్యాంగాన్ని హత్య చేయడానికి అనుమతించము. బీహార్ ఒక విప్లవాత్మక రాష్ట్రం. ఇది దేశం మొత్తానికే ఒక సందేశాన్ని పంపింది. మేము ఓటు- దొంగతనం జరగనివ్వము అని రాహుల్ అన్నారు. బీహార్ ప్రజలు తమ ఓటు- హక్కును కాపాడుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని లేకుంటే.. మోడీ, అమిత్‌షాలు మిమ్మల్ని ముంచేస్తారని ఖర్గే హితవు పలికారు. నేడు ఆయన ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రధాని మోడీకి దొంగతనం చేసే అలవాటు ఉంది. ఆయన ఓట్లను, డబ్బును దొంగిలిస్తారు. అలాగే దేశంలోని బ్యాంకులను దోచుకున్న తర్వాత భారత్ నుంచి పారిపోయిన వారిని వారు జాగ్రత్తగా చూసుకుంటారని ఆయన అన్నారు. ప్రధాని మోడీ జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీతో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. మీరు అప్రమత్తంగా ఉండండి. మీరు అప్రమత్తంగా లేకపోతే.. మోడీ, అమిత్ షాలు మిమ్మల్ని ముంచేస్తారు అని ఖర్గే అన్నారు. స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీలు దేశానికి ఓటు- హక్కుని తెచ్చారు. మనం ఆ హక్కును కోల్పోకూడదు. దీనికోసం మనం తీవ్రంగా పోరాడాలి. మన ఓటు- హక్కులకు ఉన్న ముప్పును తొలగించాలి అని ఖర్గే అన్నారు.

## అలయ్ బలయ్‌కు ముర్మును ఆహ్వానించిన దత్తన్న

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమం గురించి రాష్ట్రపతికి వివరించారు. ప్రేమ, ఆప్యాయత, సోదరభావం చాటే అలయ్ బలయ్ కార్యక్రమం చాలా మంచిదని, అనేక సంవత్సరాలుగా ప్రతి ఏటా కొనసాగడం సంతోషరమైన విషయమని రాష్ట్రపతి ప్రశంసించారు.

## అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం

మొదటిపేజీ తరువాయి..



అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు- అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు- సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్వారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. 'అఫ్గానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటు-ంబాలు వీధిన పడ్డాయి. వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు- ఎదుర్కొంటు-న్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి' అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మానుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు-ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు- చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం వచ్చినట్లు- పేర్కొన్నారు.

## మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

మొదటిపేజీ తరువాయి..

1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు- చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎస్డీఆర్ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధి కారులకు సీఎం వివరించారు. హెచ్ఎండీఏ పరిదిలో చెరువులను వెంటనే నోటిఫై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే చనిపోయిన జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

## ప్రభుత్వాన్ని ఆదేశించలేం

మొదటిపేజీ తరువాయి..

కాళేశ్వరంపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని.... రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పిటిషన్ లో తెలిపారు హరీశ్ తరపు న్యాయవాదులు. ఈ పిటిషన్ ను అత్యవసరంగా విచారించాలని కోరారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన హైకోర్టు హరీశ్ పిటిషన్ పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. సీబీఐ విచారణను ఆపాలంటూ ప్రభుత్వాన్ని తాము ఆదేశించలేమని తెలిపింది. ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమంది. తదుపరి విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేసింది. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎం-క్వై-÷-వరీ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ పై ఆదివారం అసెంబ్లీలో 10 గంటల పాటు- సుదీర్ఘ చర్చ అనంతరం సంచలన ప్రకటన చేశారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కసరత్తు

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(సాక్ష్యం): ఉపరాష్ట్రపతి ఎన్నికకు మరికొద్ది రోజులు మాత్రమే ఉండటంతో తమ అభ్యర్థి గెలుపు కోసం బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే తుది వ్యూహానికి కసరత్తు చేస్తోంది. కూటమికి చెందిన 425 మంది ఎంపీలు హాజరై 100 శాతం ఓటింగ్ జరిగేలా చూసేందుకు కసరత్తు చేస్తోంది. ప్రతి రాష్ట్రం నుంచి ఎన్డీయే ఎంపీలు తమ ఓటు- హక్కు వినియోగించుకునేందుకు ఢిల్లీకి తీసుకు వచ్చే బాధ్యతను పలువురు మంత్రులు, ఎంపీలపై ఉంచినట్లు- పార్టీ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగనుండగా దీనికి ఒకరోజు ముందు సెప్టెంబర్ 8న ఎన్డీయే ఎంపీలందరికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిన్నర్ ఇవ్వనున్నారు. ఓటింగ్ పక్రియపై అవగాహన కోసం ఎంపీలందరికీ మూడు రోజుల పాటు- వర్క్‌షాప్‌ను ఎన్డీయే కూటమి నిర్వహించనుంది. బ్యాలెట్‌ను కరెక్ట్‌గా మార్క్ చేయడం, ఎన్నికల అధికారికి ఇచ్చే పెన్‌ను తప్పనిసరిగా ఉపయోగించడం, చెల్లని ఓట్లకు అవకాశం ఇవ్వకుండా ఏవిధంగా బ్యాలెట్‌ను సరిగా ఫోల్డ్ చేయాలనే దానిపైన వర్క్‌షాప్‌లో వివరిస్తారు. సీక్రెట్ బ్యాలెట్ ఎన్నిక కావడంతో విప్ అనేది వర్తించదు. ఆ దృష్ట్యా చెల్లని ఓట్లను, క్రాస్ ఓటింగ్‌ను నిరోధించడంపై ఎన్డీయే ప్రధానంగా దృష్టి సారిస్తోంది. తమకున్న 425 ఎంపీల బలానికి తోడు అదనపు మద్దతు పొందేందుకు కూడా కూటమి నేతలు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

# కేసీఆర్‌తో అగ్రనాయకుల మంతనాలు

మొదటిపేజీ తరువాయి..

ఆదేశాలతో ఉదయం నుంచి మాజీ మంత్రి కేటీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే ఉన్నట్లు– తెలుస్తోంది. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి కూడా ఎర్రవల్లి చేరుకున్నట్లు– సమాచారం. మరికొందరు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్ నుంచి ఫామ్‌హౌస్‌కు బయలుదేరారు. అయితే.. ఇప్పటి వరకు కవిత బీఆర్ఎస్‌లో ఉందా లేదా అన్నదానికి నేటితో తెరపడిందని చెప్పవచ్చు. ఈ క్రమంలో కవితపై బీఆర్ఎస్ ఎలాంటి యాక్షన్ తీసుకుంటుందనే దానిపై సర్వాంత్ర ఆసక్తి నెలకొంది. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మాజీ సీఎం కేసీఆర్‌ను భారత రాష్ట్ర సమితి నేతలు కలిశారు. కేటీఆర్, ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు ఆయనతో సమావేశమయ్యారు. కాళేశ్వరం అంశాన్ని సీబీఐకి అప్పగిస్తామన్న ప్రభుత్వ ప్రకటనపై చర్చించినట్లు– తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ఆదివారం మాట్లాడిన మాజీ మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా భారత రాష్ట్రసమితి ఎక్స్‌లో పోస్టు చేసింది. ఇది ఆరడుగుల బుల్లెట్టు– అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చింది. సింహం సింగిల్‌గానే వస్తుందంటూ హరీశ్‌రావును ఉద్దేశించి భారత రాష్ట్ర సమితి పోస్టు చేసింది. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రచారాన్ని ఆధారాలతో సహా తిప్పికొట్టారని పేర్కొంది. మరోవైపు భారత రాష్ట్ర సమితి అధికారిక వాట్సప్ గ్రూప్‌ల నుంచి కవిత పీఆర్‌వోను పార్టీ తొలగించింది. కవిత ప్రెస్‌నోట్, వీడియో క్లిప్పులను సైతం వాట్సప్ గ్రూప్‌ల నుంచి తొలగించింది. అంతేకాకుండా హరీశ్‌రావు, సంతోష్‌కు వ్యతిరేకంగా ఉన్న వ్యాఖ్యల సారాంశాన్ని కూడా డిలీట్ చేసింది.

# ప్రమాదంలో భారత ఎన్నికల ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి..

తనపై ఏవేవో ముద్రలు వేస్తున్నారని... అస్సలు బాధగా లేదని చెప్పుకొచ్చారు. తనపై విమర్శలు చేస్తే ఉప రాష్ట్రపతి ఎన్నికల పోటీ నుంచి వెనక్కు తగ్గనని తెలిపారు. తనను విమర్శిస్తే ఈ ఎన్నికల పోటీ– నుంచి వెనక్కు తగ్గి సైలెంట్ అయిపోతానని కొంతమంది అనుకు న్నారని పేర్కొన్నారు. తనను విమర్శించే వారు తాను ఇచ్చిన తీర్పు ఒక్కసారి చదవాలని సూచించారు. కోర్టు తీర్పుల గురించి మాట్లాడేవారు వాటిని చదివి మాట్లాడాలని కోరారు. అది తన తీర్పు కాదని.. కోర్టు తీర్పు అని ఉద్ఘాటించారు. తన తీర్పును 11 మంది న్యాయమూర్తులు చదివారని... అందులో ఒక్క విషయాన్ని కూడా మార్చలేకపోయారని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సల్వా జుడంపై తీర్పు సందర్భంగా హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకుని ఆయన మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలు మసకబారుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ మాట్లాడాల్సిన అవసరముందన్నారు. ఓటు– వేసే ప్రతి పౌరుడు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజకీయ అభిప్రాయాన్ని కలిగి ఉంటారని అన్నారు. నేను ప్రతి ఎన్నికల్లో పాల్గొని నా ఓటు– హక్కు వినియోగించుకున్నాను. పౌరహక్కులు, సామాజిక న్యాయం, ఆదేశిక సూత్రాల గురించి నేను మాట్లాడుతాను. రాజకీయ ముళ్లకిరీటం ఎందుకు నెత్తిన పెట్టుకున్నారని కొందరూ అడుగుతున్నారు. వాళ్లందరికీ రాజ్యాంగాన్ని పట్టుకొని సమాధానం చెబుతున్నాను. ఉప రాష్ట్రపతి పదవి రాజకీయపరమైన పదవి కాదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఐదుసార్లు రాజ్యాంగంపై నేను ప్రమాణం చేశాను. రాజ్యాంగానికి లోబడి ఉండటమే కాదు, కాపాడటం నా బాధ్యతని, ఆదేశిక సూత్రాలను పాటించే వ్యక్తిని నేను అని అన్నారు. ఈ దేశంలోని ప్రజలు ముందు ఓటర్లు, తర్వాతనే పౌరులు అయ్యారు. ఓటరు లిస్ట్ చిత్తు కాగితం అని కొంతమంది అనుకుంటున్నారు. మాకు ఇష్టం ఉన్న వారి పేరు రాస్తాం, ఇష్టం లేని వాళ్ల పేర్లు రాయమంటే ఎలా అని ప్రశ్నించారు. మెజారిటీ ఉంది చట్టం చేస్తాం అంటే ఎలా..?.రాజ్యాంగం మంచి వాళ్ల చేతుల్లో ఉన్నంత వరకే దానికి రక్షణ అని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

# భూదాన్ భూములపై ఈడీ దర్యాప్తు ముమ్మరం
## 4.80 కోట్లు విలువైన ఆస్తులను జప్తు

హైదరాబాద్,సెప్టెంబర్ 1( ): తెలంగాణలో సంచలనం సృష్టించిన



భూదాన్ భూముల వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. అందులోభాగంగా మహమ్మద్ మునావర్ ఖాన్, అతడి భార్య ఫైకా తహోఖాన్‌కు సంబంధించిన రూ. 4.80 కోట్లు– విలువైన ఆస్తులను ఈడీ సోమవారం జప్తు చేసింది. బంజారాహిల్స్, శంషాబాద్, టోలిచౌక్‌లో ఉన్న వీరి ఆస్తులను జప్తు చేసింది. ప్రభుత్వ భూమిని అక్రమంగా విక్రయించడమే కాకుండా.. పత్రాలను వీరు ఫోర్జరీ చేసినట్లు– గుర్తించింది. అలాగే మహమ్మద్ మునావర్ ఖాన్‌తోపాటు– అతడిని సహకరించిన.. ప్రభుత్వ అధికారులపై సైతం మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు కేసు నమోదు చేశారు. నాగారవం సర్వే నెంబర్ 181లో భూదాన్ భూమిని ఖాదర్ ఉనిస్సా రెవిన్యూ రికార్డులు మార్చినట్లు– ఇప్పటికే గుర్తించారు. ఈ రెవెన్యూ రికార్డులు మార్చిన భూమిని మోసపూరితంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు విక్రయించినట్లు– ఈడీ తన దర్యాప్తులో గుర్తించింది. ఇక మనీలాండరింగ్ కింద వీరిపై ఇప్పటికే ఈడీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాలు భూదాన్ భూమి ఉంది. ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. అందులో సుమారు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు– సమాచారం. ఈ 50 ఎకరాల భూమి ప్రైవేటు– వ్యక్తులకు అప్పగించడంతో.. వారు అందులో ఎ÷–లాట్లు–గా విభజించి.. విక్రయాలు చేపట్టారు. అయితే ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది. దీంతో ఈ భూములకు సంబంధించి లావాదేవీలపై కోర్టు స్టే విధించింది. ఇక ఈ అంశంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు–.. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు గుర్తించారు. ఆ క్రమంలో భూదాన్ భూమి వ్యవహారంలోనే గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పని చేసిన అమయ్ కుమార్‌కు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేసి పలుమార్లు విచారించింది. అలాగే అప్పటి ఎమ్మెల్యేలకు సైతం నోటీ–సులు ఇచ్చి వారిని కూడా ఈడీ విచారించింది. భూదాన్ భూముల్లో ఎవరెవరైతే ఎ÷–లాట్లు– కొనుగోలు చేశారో.. వాటిని రియల్ ఎస్టేట్ కంపెనీలకు విక్రయించారో, వారిపై ఈడీ అధికారులు దృష్టి సారించారు. అందులోభాగంగా ఈ ఏడాది ఏప్రిల్‌లో పాతబస్తీలో ముమ్మర సోదాలు నిర్వహించారు. ప్రధానంగా పాతబస్తీలోని మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా, సర్ఫాన్ నివాసాల్లో సోదాలు చేపట్టిన విషయం విదితమే. ఈ కేసులో ఖదీర్ ఉన్నీసా పాత్ర చాలా కీలకమని గుర్తించినట్లు– తెలుస్తోంది. ఖదీర్ ఉన్నీసా తండ్రి ఈ 50 ఎకరాల భూమిని గతంలో భూదాన్ బోర్డుకు దానంగా ఇచ్చారు. 2021లో ఈ ఖదీర్ ఉన్నీసా తన తండ్రికి వారసురాలు తానే అంటూ వచ్చి 50 ఎకరాలు తనకు బదిలీ చేయాలంటూ అర్జీ పెట్టుకుంది. ఆ వెంటనే ఆగమేఘాల మీద రెవెన్యూ అధికారులు 50 ఎకరాల భూమిని ఖదీర్ ఉన్నీసా పేరు మీద రిజిస్టర్ చేశారు. ఆ సమయంలో జిల్లా కలెక్టర్‌గా అమయ్ కుమార్‌తో పాటు– కిందస్థాయి సిబ్బంది కూడా హడావుడిగా.. ఎలాంటి విచారణ జరుపకుండా ఈ 50 ఎకరాల భూమిని ఖదీర్ ఉన్నీసా పేరు మీద బదిలీ చేశారు. ఈ విషయాన్ని ఈడీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఖదీర్ ఉన్నీసాతో పాటు– మరికొంత మంది 50 ఎకరాల భూమిని ప్లాట్లుగా విభజించి చాలా మందికి విక్రయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ భూములు కొనుగోలు చేసిన వారిలో.. ప్రజా ప్రతినిధులు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఉన్నారని తెలుస్తోంది. అయితే నాగారం, మహేశ్వరం ప్రాంతాల్లో భూముల రేట్లు– భారీగా ఉన్నాయి. మరో వైపు భూదాన్‌కు సంబంధించి భూములు క్రయ విక్రయాలు చేసేందుకు అవకాశం ఉండదు. ఈ క్రమంలో ఖదీర్ ఉన్నీసాకు త్వరిత గతిన భూమిని రిజిస్ట్రేషన్ చేయడం వెనక కారణాలేంటి అనే దానిపై ఇప్పటికే అధికారులు పలు మార్లు విచారణ జరిపి.. అప్పటి కలెక్టర్ అమయ్ కుమార్‌తో పాటు– మిగిలిన వారి వద్ద స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. ప్రస్తుతం ఇప్పుడు ఎవరైతే ఎ÷–లాట్లు– విక్రయించారో, ఎవరైతే భూములు కొనుగోలు చేశారో వారి ఇళ్లను టార్గెట్ చేసుకుని సోదాలు కొనసాగించిన విషయం విదితమే.

## కాళేశ్వరం కుట్రల వెనుక ప్రధాన సూత్రధారి
# హరీష్‌రావు

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ–ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# సీబీఐ విచారణకు భయపడేది లేదు

మొదటిపేజీ తరువాయి..

కేసును సిబిఐకి అప్పగిస్తారట.గతంలో రాహుల్ గాంధీ దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను అంతం చేసే సెల్స్ అని అన్నారు. మిస్టర్ గాంధీ మీకు తెలుసా.. మీ సిఎం ఏం చేస్తున్నారో..? ఇలా ఎంత బెదిరించినా.. భయపడేది లేదని.. రాజకీయంగా, న్యాయపరంగా పోరాటం చేస్తాం. ప్రజలపై, న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందని కెటిఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.దీంతో పాటు గతంలో రాహుల్ చేసిన పోస్ట్‌కి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఆయన జత చేశారు. ఇదిలావుంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ సాకుతో చంద్రబాబు, మోదీలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆరోపించారు. సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ మీదనే దాడి జరగడం లేదన్న కేటీఆర్ తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు ఆ ముగ్గురు తెరతీశారని మీడియా వద్ద విమర్శించారు. తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్ఎస్‌లను లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టు–కునేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీ–ఆర్ మండిపడ్డారు. మోదీ, చంద్రబాబు ఎజెండా మేరకు బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెట్టారని, ఇక్కడి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమేనని అన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ– సంస్థలను మోదీ జేబు సంస్థలుగా విమర్శించిన రేవంత్.. 48 గంటల్లోనే ఎందుకు మాట మార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఓ వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అంతా కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం మోదీ ప్రాపకం కోసం వాటిని ఉపయోగించుకుంటు–న్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి చేదుగా అనిపించిన సీబీఐ, రేవంత్‌కు మాత్రం ముద్దొస్తుందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కోరగానే సీబీఐకి అప్పజెప్పడం ఆ రెండు పార్టీల అక్రమ బంధానికి సాక్ష్యం అని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, బంగారు తెలంగాణ నిర్మాతగా చరిత్ర సృష్టించిన కేసీఆర్ మీద విష ప్రచారం చేయాలన్న దుర్మార్గ, రాక్షస ఆలోచనతో రేవంత్ ఉన్నాడని కేటీ–ఆర్ విరుచుకుపడ్డారు. గతంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలినా, సుంకిశాలలో సైడ్ వాల్ కూలినా, వట్టెం పంప్ హౌజ్ కూలిపోయినా, పెద్దవాగు రెండుసార్లు కొట్టుకుపోయినా కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని కేటీ–ఆర్ గుర్తుచేశారు. అప్పుడు రాని జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ–మేడిగడ్డ రెండు పిల్లర్లు కుంగితే మాత్రం ఆగమేఘాల మీద వచ్చి తలాతోకలోని రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మీద ఈగ కూడా వాలకుండా ప్రధాని మోదీ కాపాడుతున్న సంగతిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. పద్నాలుగేళ్ల ఉద్యమంలో, పదేళ్ల ప్రగతి ప్రస్థానంలో, రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతుకగా నిలుస్తున్న కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని అణచివేసే కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందన్నారు. సీబీఐకే కాదు, ఏ ఏజెన్సీకి కాళేశ్వరం విచారణ అప్పచెప్పినా బీఆర్ఎస్ పార్టీ భయపడదని చెప్పారు. బీజేపీతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలను ధైర్యంగా ఎదుర్కొంటామన్నారు. న్యాయస్థానాలపైన తమకు సంపూర్ణ నమ్మకం ఉందన్న కేటీఆర్.. అక్కడ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. బెదిరింపులు, కేసులు తమకు కొత్త కాదని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాల–కై–నా, ఎలాంటి త్యాగాల–కై–నా సిద్ధమేనని స్పష్టంచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు ఇవ్వడాన్ని నిరసరగా శాసన మండలిలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన నిర్వహిస్తున్నారు.

# కేశవరావు అధ్యక్షత ఎడ్యుకేషన్ పాలసీ ఏర్పాటు

హైదరాబాద్,సెప్టెంబర్ 1(సాక్ష్యం): తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ ఏర్పాటుకు సోమవారం కమిటీని ఏర్పాటు– చేసింది. ఈ కమిటీ–చైర్మన్‌గా ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావును నియమించింది. ఆయనతో సహా ఏడుగురు సభ్యులతో కమిటీ–ని ఏర్పాటు– చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ కమిటీ–.. తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది.


यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | Union Bank of India A Government of India Undertaking

**క్రెడిట్ రికవరీ డిపార్ట్‌మెంట్, రీజినల్ ఆఫీస్, సిద్దిపేట్**

**బంగారు ఆభరణాల బహిరంగ వేలం ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఈ క్రింది గడువు ముగిసిన/ NPA గోల్డ్ లోన్ అకౌంట్స్‌కు సంబంధించి బ్యాంకుకు తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను **18-09-2025న మధ్యాహ్నం 3.00 గంటలకు** క్రింద జాబితా చేయబడిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల ఆవరణలలో బహిరంగ వేలంద్వారా విక్రయించడం జరుగుతుంది. రుణం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి-వేలానికి ఉంచబడుతున్న ఖాతాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| క్ర. సం. | బ్రాంచ్ పేరు | లోన్ నంబర్ | రుణగ్రహీత పేరు మరియు చిరునామా | మంజూరు చేసిన తేదీ | బంగారం స్థూల బరువు (గ్రాములలో) | బంగారం నికర బరువు (గ్రాములలో) |
|---|---|---|---|---|---|---|
| 1 | **సంగారెడ్డి (మెయిన్ బ్రాంచ్)** మెయిన్ రోడ్, సంగారెడ్డి 502001 సంగారెడ్డి మొబైల్: 9321710291 | 102916540001201 | పుల్లయ్యగారి సాయి చంద్ర గౌడ్ ఫ్లాట్ నెం 202 మొవ్వ జ్యోతి ఎన్‌క్లేవ్ మాధవపురి హిల్స్ అమీన్ పూర్ హైదరాబాద్ పిన్: 500050 మొబైల్: 9701111191 | 20-04-2024 | 65.3 | 45 |
| 2 | **సంగారెడ్డి (మెయిన్ బ్రాంచ్)** మెయిన్ రోడ్, సంగారెడ్డి 502001 సంగారెడ్డి మొబైల్: 9321710291 | 102916540001200 | పుల్లయ్యగారి సాయి చంద్ర గౌడ్ ఫ్లాట్ నెం 202 మొవ్వ జ్యోతి ఎన్‌క్లేవ్ మాధవపురి హిల్స్ అమీన్ పూర్ హైదరాబాద్ పిన్: 500050 మొబైల్: 9701111191 | 20-04-2024 | 21 | 18 |
| 3 | **బైపాస్ రోడ్ (బ్రాంచ్)** ఇం.నం. 4-33&34, బైపాస్ రోడ్, ప్రశాంతి నగర్, సంగారెడ్డి, బైపాస్ రోడ్ | 246416540002306 | గుమ్మడి చిన్న మస్తాన్ SO అడెయ్య 13 94 పిడికిటి వారి పల్లి (గ్రా) పుల్లలచెరువు మండలం ప్రకాశం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ పిన్: 523328 | 22-03-2024 | 8.5 | 6.7 |
| 4 | **టేక్మల్ (బ్రాంచ్)** బస్టాండ్ దగ్గర, పి.ఓ. టేక్మల్, అందోల తహసీల్, టేక్మల్, పిన్: 502302 మొబైల్: 8928623316 | 057316630000092 | బానోత్ సురేష్ SO మల్లు నెం:8-60 నెలబోయిన వాడు తాండ టేక్మాల్ మెదక్ పిన్:502302 మొబైల్:8185820678 | 05-03-2024 | 19.16 | 17.24 |
| 5 | **టేక్మల్ (బ్రాంచ్)** బస్టాండ్ దగ్గర, పి.ఓ. టేక్మల్, అందోల తహసీల్, టేక్మల్, పిన్: 502302 మొబైల్: 8928623316 | 057316630000093 | బానోత్ సురేష్ SO మల్లు నెం:8-60 నెలబోయిన వాడు తాండ టేక్మాల్ మెదక్ పిన్:502302 మొబైల్:8185820678 | 05-03-2024 | 19.80 | 17.89 |
| 6 | **సిద్దిపేట్ ముస్తాబాద్ చౌరస్తా (బ్రాంచ్)** గ్రౌండ్ ఫ్లోర్, సర్వే నం. 462/ఇ, ప్లాట్ నం. 1, 2, 3, & 4 సిద్దిపేట్, నర్సాపూర్ క్రాస్ రోడ్స్, పిన్: 502103 మొబైల్: 9137130692 | 306926540001941 | మర్పడగ బాలమ్మ భర్త మర్పడగ మల్లయ్య ఇం.నం. 3-38 వెంకటాపూర్ నంగునూర్ సిద్దిపేట్ పిన్: 502375 మొబైల్: 7675974635 | 21-02-2024 | 20.5 | 18 |
| 7 | **దుద్దెడ - ఓల్డ్ కొండపాక (బ్రాంచ్)** ఇ.నం. 4-5, రాజీవ్ గాంధీ మార్గ్, దుద్దెడ, పిన్: 502277 మొబైల్: 9372206611 | 066116630000588 | ముస్త్యాల సురేందర్ తండ్రి వెంకటయ్య జప్తి నాచారం కొండపాక సిద్దిపేట్ పిన్: 502372 | 09-02-2024 | 4.7 | 4 |

ఆసక్తిగల వ్యక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (బ్రాంచ్ పేరు) పేరుతో రూ.10000/-డిడి/నగదు (తిరిగి చెల్లించదగినది) ఇఎండితో వేలంలో పాల్గొనవచ్చు. ఎటువంటి కారణం చెప్పకుండానే బ్రాంచ్ మేనేజర్ వేలాన్ని అంగీకరించవచ్చు/తిరస్కరించవచ్చు/వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు.

**తేది: 01.09.2025, ప్రదేశం: సిద్దిపేట్** **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొరకు, అధీకృత అధికారి**



Canara Bank A Government of India Undertaking | सिंडिकेट Syndicate

**ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)**
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/A, ప్లాట్ నం. 85, రైల్ నిలయం పక్కన, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com
కాంటాక్ట్ నం: 040-27725283

**Ref No.:No. 2752/ARMB/RN/STDC/2025** **Date: 22.08.2025**

**సెక్షన్ 13 (8) కింద రుణగ్రహీత/ హామీదారులు/తనఖాదారునికి విమోచన నోటీసు:**

**1) మెస్సర్స్ సెయింట్ డేనియల్ క్రిస్టియన్ మైనారిటీ ఎడ్యుకేషనల్ సొసైటీ,** మైసిరెడ్డిపల్లి గ్రామం, బొమ్మలరామారం మండలం, నల్గొండ జిల్లా, (ఇప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లా) తెలంగాణ- 508126 **ప్రాతినిధ్యం వహిస్తున్న దాని ఛైర్మన్ i) శ్రీమతి లేట్ పి మేరీ భర్త శ్రీ మోసెస్** ii) శ్రీ ఎ ఎం కె ప్రసాద్ iii) **Ms. అనిత తండ్రి** శ్రీ ఎ ఎం కె ప్రసాద్ iv) **Ms. ఎ పూర్ణిమ** v) శ్రీ ఎ రవితేజ.

1) **శ్రీమతి లేట్ పి మేరీ** భర్త శ్రీ మోసెస్ ఇం.నం. సి 102, రవీంద్ర నగర్ కాలనీ, హబ్సిగూడ, హైదరాబాద్ - 500007. 2) **శ్రీ ఎ ఎం కె ప్రసాద్** తండ్రి శ్రీ ఎ పి సి రావు ఇం.నం. సి 102, రవీంద్ర నగర్ కాలనీ, హబ్సిగూడ, హైదరాబాద్ - 500007. 3) **శ్రీమతి ఎ రుథి భర్త** శ్రీ పాల్ ఇం.నం. సి 102, రవీంద్ర నగర్ కాలనీ, హబ్సిగూడ, హైదరాబాద్ - 500007 4) **Ms. ఎ అనిత** తండ్రి శ్రీ ఎ ఎం కె ప్రసాద్ ఇం.నం. సి 102, రవీంద్ర నగర్ కాలనీ, హబ్సిగూడ, హైదరాబాద్ - 500007. 5) **Ms. ఎస్తేర్** తండ్రి శ్రీ పాల్ ఇం.నం. సి 102, రవీంద్ర నగర్ కాలనీ, హబ్సిగూడ, హైదరాబాద్ - 500007. 6) **శ్రీ ఎ పాల్ తండ్రి** శ్రీ ఎ నర్సయ్య ఇం.నం. 1-100/101, హైదర్‌నగర్, హైదరాబాద్ - 500085. 7) **శ్రీ జి డేనియల్** తండ్రి శాంతయ్య 303, అక్రుతి ఎన్‌క్లేవ్, రోడ్ నెం. 4, కె పి హెచ్‌బి కాలనీ, హైదరాబాద్ - 500085. 8) **శ్రీ జి మనస్సే** తండ్రి శ్రీ జి సైదయ్య, 406, సూర్యతేజ అపార్ట్‌మెంట్స్, ధర్మారెడ్డి కాలనీ, కె పి హెచ్‌బి కాలనీ, హైదరాబాద్ - 500085.

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం"గా సూచిస్తారు)లోని సెక్షన్ 13 (8) కింద విముక్తి హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.**

దిగువ సంతకందారు **కెనరా బ్యాంక్ అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్** (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్"గా పేర్కొనబడతారు) చట్టం కింద నియమించబడిన అధీకృత అధికారిగా సర్ఫేసీ రూల్స్‌లోని సెక్షన్ 13(8)తో చదవబడిన రూల్ 8(6) క్రింద మీ అందరికి ఈ నోటీసును జారీ చేస్తున్నాము.

**మీ అందరికీ తెలిసినట్లుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ చట్టంలోని సెక్షన్ 13(2) కింద రుణగ్రహీత/సంస్థకు M/s సెయింట్ డేనియల్ క్రిస్టియన్ మైనారిటీ ఎడ్యుకేషనల్ సొసైటీ, (రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు పేరు) వారిని రూ. 1,47,76,593.07 /- (ఒక కోటి నలభై ఏడు లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల తొంబై మూడు మరియు ఏడు పైసలు మాత్రమే) మరియు దానిపై పేర్కొన్న వడ్డీని నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలని కోరుతూ 04/05/2013న డిమాండ్ నోటీసులను జారీ చేశారు.**

రుణగ్రహీతలు / సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన పేర్కొన్న పేర్లు) పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **చట్టంలోని సెక్షన్ 13(4) కింద అధీకృత అధికారి 27/12/2013 నాటి స్వాధీన నోటీసులో వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను సింబాలిక్/భౌతిక స్వాధీనపరుచుకున్నారు. ఇంకా, చెప్పబడిన సింబాలిక్/భౌతిక స్వాధీన నోటీసును విశాలాంధ్ర (తెలుగు) మరియు ది హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో 28/12/2013న ప్రచురించడం జరిగింది.**

SARFAESI చట్టం, 2002 లోని నిబంధనలను SARFAESI నియమాలలోని నియమం 8(6) తో చదవడానికి అనుగుణంగా, మీ అందరికీ ఈ నోటీసు అందిన **30 రోజులలోపు,** సెక్యూర్డ్ క్రెడిటార్ ఆధీనంలో ఉన్న క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి మరియు తిరిగి పొందేందుకు చివరి మరియు ఆఖరి అవకాశం ఇవ్వబడింది. **01/04/2013 నాటికి రూ. 1,47,76,593.07 /- (ఒక కోటి నలభై ఏడు లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల తొంబై మూడు మరియు ఏడు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలను పూర్తిగా చెల్లించాలి. లేని పక్షంలో సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించడానికి చట్టం కింద అమ్మకపు నోటీసు క్రింద పేర్కొన్న పద్ధతుల్లో ఒకదానిని పేర్కొంటూ వార్తాపత్రికలో ప్రచురించబడుతుంది.**

**I. ఇలాంటి సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా, లేదా ii. ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా, లేదా iii. ఇ-వేలం మోడ్ ద్వారా సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా,** లేదా **iv. ప్రైవేట్ ఒప్పందం ద్వారా.**

చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించబడే తేదీకి ముందు ఎప్పుడైనా మీరు సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకునే హక్కు కలిగి ఉంటారు, లేకుంటే చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖా పెట్టిన ఆస్తిని రీడీమ్ చేసుకునే మీ హక్కు రద్దవుతుంది.

**(సెక్యూరిటీ అసెట్స్ వివరాలు)**

| స్థిరాస్తి | టైటిల్ హోల్డర్ పేరు |
|---|---|
| 1. మైసిరెడ్డిపల్లి గ్రామం, బొమ్మలరామారం మండలం, నల్గొండ జిల్లా (ఇప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లా), రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ SRO భువనగిరి, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, గ్రామ పంచాయతీ మైసిరెడ్డిపల్లి, మండల పరిషత్ బొమ్మలరామారం మరియు జిల్లా పరిషత్ నల్గొండ (ఇప్పుడు యాదాద్రి భువనగిరి) వద్ద సర్వే నెం. 13/6లో Ac 12.09 Gts లేదా 4.89 హెక్టార్లు ఉన్న కళాశాల భవనం మరియు వాటిపై భవనాల నిర్మాణం యావత్తు మరియు వాటి సరిహద్దులు: **సర్వే నెం. 13/6కి సరిహద్దులు: ఉత్తరం: 66' వెడల్పు రోడ్డు, దక్షిణం: శ్రీ సుధాకర్ రెడ్డికి చెందిన సర్వే నెం. 19, తూర్పు: సర్వే నెం. 14 పశ్చిమం: 60' వెడల్పు రోడ్డు.** | **M/s. సెయింట్ డేనియల్ క్రిస్టియన్ మైనారిటీ ఎడ్యేకేషనల్ సొసైటీ** |
| 2. రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం మరియు మునిసిపాలిటీ, SRO ఉప్పల్ కింద హబ్సిగూడ గ్రామంలో సర్వే నంబర్లు 67/2, 71/1, 72, 73/1, 74/1, 74/3, 78/1 & 70/2 ప్లాట్ నంబర్ 102 ఉన్న ఓపెన్ ల్యాండ్ విస్తీర్ణం 240 చదరపు గజాలు లేదా 200.67 చదరపు మీటర్లు మరియు దానిపై భవనాల నిర్మాణం యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 101, దక్షిణం: ప్లాట్ నం. 103, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఉస్మానియా విశ్వవిద్యాలయ సరిహద్దు.** | **శ్రీ అడుసుమిల్లి మురళీ కృష్ణ ప్రసాద్** |

ఇది సబ్జెక్ట్ చట్టం/లేదా ఏదైనా ఇతర చట్టం కింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు భంగం కలిగించదు.

**తేది: 22.08.2025, ప్రదేశం: హైదరాబాద్** **అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**



Canara Bank A Government of India Undertaking | सिंडिकेट Syndicate

**ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)**
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/A, ప్లాట్ నం. 85, రైల్ నిలయం పక్కన, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com
కాంటాక్ట్ నం: 040-27725283

**Ref No.:No. 2752/ARMB/RN/STJC/2025** **Date: 22.08.2025**

**సెక్షన్ 13 (8) కింద రుణగ్రహీత/ హామీదారులు/తనఖాదారునికి విమోచన నోటీసు:**

**1) మెస్సర్స్ సెయింట్ జాబ్స్ క్రిస్టియన్ మైనారిటీ ఎడ్యుకేషనల్ సొసైటీ,** మైసిరెడ్డిపల్లి గ్రామం, బొమ్మలరామారం మండలం, నల్గొండ జిల్లా, (ఇప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లా) తెలంగాణ- 508126 **ప్రాతినిధ్యం వహిస్తున్న దాని ఛైర్మన్ i) శ్రీమతి లేట్ పి మేరీ భర్త శ్రీ మోసెస్** ii) శ్రీ ఎ ఎం కె ప్రసాద్ iii) **Ms. అనిత తండ్రి** శ్రీ ఎ ఎం కె ప్రసాద్ iv) **Ms. ఎ పూర్ణిమ** v) శ్రీ ఎ రవితేజ.

1) **శ్రీమతి లేట్ పి మేరీ** భర్త శ్రీ మోసెస్ ఇం.నం. సి 102, రవీంద్ర నగర్ కాలనీ, హబ్సిగూడ, హైదరాబాద్ - 500007. 2) **శ్రీ ఎ ఎం కె ప్రసాద్** తండ్రి శ్రీ ఎ పి సి రావు ఇం.నం. సి 102, రవీంద్ర నగర్ కాలనీ, హబ్సిగూడ, హైదరాబాద్ - 500007. 3) **శ్రీమతి ఎ రుథి భర్త** శ్రీ పాల్ ఇం.నం. సి 102, రవీంద్ర నగర్ కాలనీ, హబ్సిగూడ, హైదరాబాద్ - 500007 4) **శ్రీమతి ఎ అనిత** తండ్రి శ్రీ ఎ ఎం కె ప్రసాద్ ఇం.నం. సి 102, రవీంద్ర నగర్ కాలనీ, హబ్సిగూడ, హైదరాబాద్ - 500007. 5) **శ్రీమతి ఎస్తేర్** తండ్రి శ్రీ పాల్ ఇం.నం. సి 102, రవీంద్ర నగర్ కాలనీ, హబ్సిగూడ, హైదరాబాద్ - 500007. 6) **శ్రీ ఎ పాల్** తండ్రి శ్రీ ఎ నర్సయ్య ఇం.నం. 1-100/101, హైదర్‌నగర్, హైదరాబాద్ - 500085. 7) **శ్రీ కె జె చాకో** తండ్రి శాంతయ్య 303, అక్రుతి ఎన్‌క్లేవ్, రోడ్ నెం. 4, కె పి హెచ్‌బి కాలనీ, హైదరాబాద్ - 500085. 8) **శ్రీ సి హెచ్ పీటర్** తండ్రి శ్రీ జి సైదయ్య, 406, సూ ర్యతేజ అపార్ట్‌మెంట్స్, ధర్మారెడ్డి కాలనీ, కె పి హెచ్‌బి కాలనీ, హైదరాబాద్ - 500085.

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం"గా సూచిస్తారు)లోని సెక్షన్ 13 (8) కింద విముక్తి హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.**

దిగువ సంతకందారు **కెనరా బ్యాంక్, అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్** (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్"గా పేర్కొనబడతారు) చట్టం కింద నియమించబడిన అధీకృత అధికారిగా సర్ఫేసీ రూల్స్‌లోని సెక్షన్ 13(8)తో చదవబడిన రూల్ 8(6) క్రింద మీ అందరికి ఈ నోటీసును జారీ చేస్తున్నాము.

**మీ అందరికీ తెలిసినట్లుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ చట్టంలోని సెక్షన్ 13(2) కింద రుణగ్రహీత/సంస్థకు M/s సెయింట్ జాబ్స్ క్రిస్టయన్ మైనారిటీ ఎడ్యుకేషనల్ సొసైటీ (రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు పేరు) వారిని రూ. 1,07,69,995.42 /- (ఒక కోటి ఏడు లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై ఐదు మరియు నలభై రెండు పైసలు మాత్రమే) మరియు దానిపై పేర్కొన్న వడ్డీని నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలని కోరుతూ 04/05/2013న డిమాండ్ నోటీసులను జారీ చేశారు.**

రుణగ్రహీతలు / సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన పేర్కొన్న పేర్లు) పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **చట్టంలోని సెక్షన్ 13(4) కింద అధీకృత అధికారి 27/12/2013 నాటి స్వాధీన నోటీసులో వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను సింబాలిక్/భౌతిక స్వాధీనపరుచుకున్నారు. ఇంకా, చెప్పబడిన సింబాలిక్/భౌతిక స్వాధీన నోటీసును విశాలాంధ్ర (తెలుగు) మరియు ది హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో 28/12/2013న ప్రచురించడం జరిగింది.**

SARFAESI చట్టం, 2002 లోని నిబంధనలను SARFAESI నియమాలలోని నియమం 8(6) తో చదవడానికి అనుగుణంగా, మీ అందరికీ ఈ నోటీసు అందిన **30 రోజులలోపు,** సెక్యూర్డ్ క్రెడిటార్ ఆధీనంలో ఉన్న క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి మరియు తిరిగి పొందేందుకు చివరి మరియు ఆఖరి అవకాశం ఇవ్వబడింది. **01/04/2013 నాటికి రూ. 1,07,69,995.42 /- (ఒక కోటి ఏడు లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై ఐదు మరియు నలభై రెండు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలను పూర్తిగా చెల్లించాలి. లేని పక్షంలో సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించడానికి చట్టం కింద అమ్మకపు నోటీసు క్రింద పేర్కొన్న పద్ధతుల్లో ఒకదానిని పేర్కొంటూ వార్తాపత్రికలో ప్రచురించబడుతుంది.**

**I. ఇలాంటి సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా, లేదా ii. ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా, లేదా iii. ఇ-వేలం మోడ్ ద్వారా సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా,** లేదా **iv. ప్రైవేట్ ఒప్పందం ద్వారా.**

చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించబడే తేదీకి ముందు ఎప్పుడైనా మీరు సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకునే హక్కు కలిగి ఉంటారు, లేకుంటే చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖా పెట్టిన ఆస్తిని రీడీమ్ చేసుకునే మీ హక్కు రద్దవుతుంది.

**(సెక్యూరిటీ అసెట్స్ వివరాలు)**

| స్థిరాస్తి | టైటిల్ హోల్డర్ పేరు |
|---|---|
| 1. మైసిరెడ్డిపల్లి గ్రామం, బొమ్మలరామారం మండలం, నల్గొండ జిల్లా (ఇప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లా), రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ SRO భువనగిరి, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, గ్రామ పంచాయతీ మైసిరెడ్డిపల్లి, మండల పరిషత్ బొమ్మలరామారం మరియు జిల్లా పరిషత్ నల్గొండ (ఇప్పుడు యాదాద్రి భువనగిరి) వద్ద సర్వే నెం. 14లో Ac 5.26 3/4 Gts లేదా 2.29 హెక్టార్లు & సర్వే నెం. 18లో ఎకె. 7.04 1/2 Gts లేదా 2.86 హెక్టార్లు ఉన్న కళాశాల భవనం మరియు దానిపై భవనాల నిర్మాణం యావత్తు మొత్తం విస్తీర్ణం ఎకె. 12.31 1/4 Gts లేదా 5.15 హెక్టార్లు మరియు వాటి సరిహద్దులు: **సర్వే నెం. 14కి సరిహద్దులు:** ఉత్తరం: 66' వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్వే నెం. 18, తూర్పు: సర్వే నెం. 15 పశ్చిమం: సర్వే నెం. 13/6. **సర్వే నెం. 18 సరిహద్దులు:** ఉత్తరం: సర్వే నెం. 14, దక్షిణం: సర్వే నెం. 18 పార్ట్ శ్రీ ఎ కె ప్రసాద్‌కు చెందిన, తూర్పు: సర్వే నెం. 18 పశ్చిమం: 60' వెడల్పు రోడ్డు. | **M/s. సెయింట్ జాబ్స్ క్రిస్టియన్ మైనారిటీ ఎడ్యేకేషనల్ సొసైటీ** |
| 2. రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం మరియు మునిసిపాలిటీ, SRO ఉప్పల్ కింద హబ్సిగూడ గ్రామంలో సర్వే నంబర్లు 67/2, 71/1, 72, 73/1, 74/1, 74/3, 78/1 & 70/2 ప్లాట్ నంబర్ 101 ఉన్న ఓపెన్ ల్యాండ్ విస్తీర్ణం 442 చదరపు గజాలు లేదా 369 చదరపు మీటర్లు మరియు దానిపై భవనాల నిర్మాణం యావత్తు మరియు సరిహద్దులు: **ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఉస్మానియా విశ్వవిద్యాలయ సరిహద్దు.** | **శ్రీ అడుసుమిల్లి మురళీ కృష్ణ ప్రసాద్** |

ఇది సబ్జెక్ట్ చట్టం/లేదా ఏదైనా ఇతర చట్టం కింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు భంగం కలిగించదు.

**తేది: 22.08.2025, ప్రదేశం: హైదరాబాద్** **అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

# ప్రెస్ క్లబ్ నిధులు దుర్వినియోగం చేసిన పూర్వ అధ్యక్ష, కార్యదర్శుల నుండి నిధులు రికవరీ చేయాలి

## హన్మకొండ జిల్లా కలెక్టర్ కు ఐజేయూ, ప్రెస్ క్లబ్ నాయకుల వినతి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):
గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నిధులు దుర్వినియోగం చేసి కేసులు ఎదుర్కొంటున్న పూర్వ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లుపై చట్టపరమైన చర్యలు తీసుకుని నిధుల రికవరీ అయ్యేలా చూడాలని, ప్రెస్ క్లబ్ కు అట్టి నిధులు జమచేయించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ),గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు వారు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండెం వేణుమాధవ్, కంకణాల సంతోష్, రాష్ట్ర హౌ




సింగ్, వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, జర్నలిస్టులు కోల్ల కృష్ణకుమార్ రెడ్డి, నాగరాజు, బండారి ప్రమోద్, సర్వేశ్వర్, సిద్దోజు రాకేష్, రవి, తదితరులు ఉన్నారు. ప్రెస్ క్లబ్ నిధులను దుర్వినియోగం చేసిన తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లుతో సామరస్య పూర్వకంగా పలుమార్లు సమావేశాలను అన్ని యూనియన్ల బాధ్యులు, క్లబ్ బాధ్యులతో కలసి ఉమ్మడిగా నిర్వహించినా వారు పెడచెవిన పెట్టడంతో వారిపై చట్టపరమైన చర్యలకు ఆ సమావేశం సిఫార్సు చేసిందని, ఆ నిర్ణయాలను వారు ధిక్కరించటంతో విధిలేని పరిస్థితుల్లో సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటం జరిగిందని వివరించారు. అట్టి ఫిర్యాదుపై సుబేదారి పీఎస్ లో ఎఫ్ఐఆర్ నెంబర్ 206/2024 కేసు నమోదైందని తెలిపారు. ఆ కేసు విషయంలో చొరవ తీసుకుని వారి నుండి నిధుల రికవరీ అయ్యేలా చూసి క్లబ్ కు జమచేయించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నాటికి క్లబ్ లో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేసేందుకు నిర్ణయించామని కలెక్టర్ కు వివరించారు. తక్షణమే పూర్వ అద్యక్ష, కార్యదర్శుల నుండి నిధులు రికవరీ చేయించాలని వారు కోరారు. ఈ వినతిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

# కులగణనలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పనతో కాంగ్రెస్ హర్షం

## కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్..మేకల కుమార్ తొర్రూరు పట్టణ అధ్యక్షులు..సోమ రాజశేఖర్

సెప్టెంబర్ 01 సాక్ష్యం న్యూస్ తొర్రూరు ప్రతినిధి
తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు



అన్నారు.42 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదించినందుకు హర్ష వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కులగణన జరిగిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదించడం జరిగిందన్నారు. బీసీల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.ఈ జీవోను ఎవరు వ్యతిరేకించిన రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి,కాంగ్రెస్ నాయకులు గుండాల నర్సయ్య, చెవిటి సధాకర్,తాళ్లపల్లి బిక్షం గౌడ్, బచ్చలి లక్ష్మణ్, దొంగరి శంకర్, అలువాల సోమయ్య, రాజేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్,మోకాటి వెంకన్న, వెన్నెం సోమిరెడ్డి, దీకొండ మధు గౌడ్, మల్లారెడ్డి, వల్లపు యాకయ్య, దేవేందర్ రాజు, మహేష్ యాదవ్,నల్లమాస మహేష్,వెంకట సాయిలు,ఎనగందుల శ్రీనివాస్, జలగం వెంకన్న, ఎ.రమేష్,పరశురాములు,రవి, రమేష్ నాయక్,గోపి సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# బౌ.. బౌ.. భద్రం

## వీధి కుక్కల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు

చిట్యాల, సెప్టెంబర్ 1(సాక్ష్యం): చిట్యాల పురపాలక పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీధి కుక్కల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చిట్యాల పురపాలక శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఇట్టి అవగాహన సదస్సులో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉన్నందున విద్యార్థులందరూ తమ యొక్క పరిసరాల్లో ఉన్న వీధి కుక్కల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని, ప్రమాదవశాత్తు వీధి కుక్కలు కరిచినట్లయితే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆంటీ రాబిస్ టీకాను వేయించుకోవాలని, ఎవరైనా పెంపుడు కుక్కలు పెంచుకున్నట్లయితే



వాటికి క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్ చేయించాలని, శుభకార్యాలు మరియు ఇతర ఫంక్షన్లలో ఎక్కడైనా మిగిలిపోయిన ఆహార పదార్థాలు ఉంటే వాటిని మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలలో మాత్రమే వేయాలని లేనిచో వాటిలో మిగిలిపోయిన మాంసం తిన్న వీధి కుక్కల యొక్క ప్రవర్తన మారిపోతుందని, వీధి కుక్కల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండేలా విద్యార్థులుగా మీరు మీ యొక్క తల్లిదండ్రులను మరియు మీ యొక్క పరిసరాల్లో ఉన్నటువంటి ప్రజల కు అవగాహన కల్పించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి దిగుమతులపై సుంకాన్ని రద్దు చేయడం పత్తి రైతులకు మరణ శాసనమే

## ఈనెల 3న మండల కేంద్రాల్లో నిరసన ధర్నాలు

### ఎస్ కె ఎం జిల్లా సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాన్ని తక్షణమే తొలగిస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించడం దేశీయ పత్తి రైతులకు తీరని హానికరమని తక్షణమే ఈ నోటిఫికేషన్ ను రద్దుచేసి, పత్తి రైతుల పండించిన పంటకు కనీస మద్దతు ధర క్వింటాకు రూ10, 075 లను ప్రకటించి ఎన్నికల హామీలను అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) ఆధ్వర్యంలో వరంగల్ లోని ఓంకార్ భవన్ లో వరంగల్ జిల్లా రైతు సంఘాల సంయుక్త సమావేశం వీరగోని శంకరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ ,జిల్లా కన్వీనర్లు ఈసంపల్లి బాబు సోమిడి శ్రీనివాస్ జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ మైదం పాణి ఓదెల రాజన్న ఐతమ్ నాగేష్ తదితర రైతు సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పత్తి సాగుదారులకు మరణ శాసనంగా తెచ్చిన పత్తి దిగుమతి సుంకాన్ని తొలగించాలనే నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దిగుమతి సుంకం తొలగింపు దేశీయ పత్తి ధరపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందనీ రైతులు పండించిన పత్తి ధర ఖచ్చితంగా తగ్గుతుందని, రైతులు మరింత బాధ, అప్పులకు గురవుతారని, ప్రధానమంత్రి మోడీ మాటలు మోసపూరితమని ఆరోపించారు. మన దేశ రైతులకు ఇచ్చే అత్యధిక ప్రాధాన్యత ఇదేనా అని ప్రశ్నించారు. గత 11 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం పత్తి రైతులకు సి2ం50శాతం స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ధరను ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. 2025 సంవత్సరంలో వ్యవసాయ వ్యయ కమిషన్ ఖరీఫ్ పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం పత్తి ధర క్వింటాకు పదివేల 75 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.7,710 మాత్రమే ప్రకటించి క్వింటాకు రూ.2365 నష్టం కలిగిస్తున్నారని అన్నారు. దేశంలో అత్యధికంగా పత్తి పండించే రైతులే ఆత్మహత్యలకు గురవుతున్నారన్నారు.ఈ క్రమంలో పత్తిపై దిగుమతి సుంకాన్ని తొలగించడం వల్ల లక్షలాది పత్తి రైతు కుటుంబాల జీవనోపాధి మరింత తగ్గిపోయి ఆత్మహత్యల పరంపర



మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో పత్తి సాగు విస్తీర్ణం దాదాపు 120.55 లక్షల హెక్టార్లు ఇది ప్రపంచంలోని మొత్తం పత్తి విస్తీర్ణంలో దాదాపు 36శాతం ఉంటుందని పత్తి విస్తీర్ణం పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద దేశం అని. రాష్ట్రాలలో, మహారాష్ట్ర పత్తి సాగులో అతిపెద్ద విస్తీర్ణం కలిగి ఉండగా తరువాత గుజరాత్ తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయని పత్తి సాగులో దాదాపు 67% వర్షాధారంపై ఆధారపడి ఉంటుందన్నారు. అందుకని పత్తి రైతులకు గుడిబండగా మారే విదేశీ పత్తిపై 11% సుంకాల ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 2014 ఎన్నికల హామీ ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈనెల 3న అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించి తహసిల్దార్ లకు వినతి పత్రాలు ఇవ్వాలని, గ్రామాల్లో పత్తి రైతుల సమావేశాలు నిర్వహించి, తీర్మానాన్ని ఆమోదించి, నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని పత్తికి క్వింటాలుకు రూ.10,075 ప్రకటించాలని 2014 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే క్షేత్రస్థాయిలో రైతులను సమీకరించి ఉదృత ఆందోళనలకు రైతు సంఘాలు పూనుకుంటాయని హెచ్చరించారు.

# కాళేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్ పై బురద చల్లే ప్రయత్నం

## బీఆర్ ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
కాళేశ్వరం ప్రాజెక్టుతో కమిషన్ పేరుతో కేసీఆర్ పై బురద చల్లే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు చేస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని హనుమకొండ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. మొదట బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నుంచి కాళోజీ జంక్షన్, అంబేద్కర్ జంక్షన్, పబ్లిక్ గార్డెన్, అశోక జంక్షన్, హనుమకొండ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. హనుమకొండ ప్రధాన రహదారిపై బైఠాయించి, నినాదాలు చేశారు.ఈ క్రమంలో దిష్టి బొమ్మ దహనం చేసేందుకు వినయ్ భాస్కర్ ప్రయత్నించగా, స్థానిక సీఐ శివకుమార్ వినయ్ భాస్కర్ ని నెట్టివేసే ప్రయత్నం చేశారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. చివరకు ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది. బీడువారిన భూములకు నీళ్లిచ్చింది కాళేశ్వరం ప్రాజెక్టు అని అన్నారు. కాళేశ్వర ప్రాజెక్టు అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్‌లు, 203 కిలో మీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 141 టీఎంసీల స్టోరేజీ, 530 మీటర్లకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల నిటి ఉపయోగం... ఇంత పెద్ద కాళేశ్వర





ప్రాజెక్టులో కేవలం ఒక బ్యారేజీలోని 100 పిల్లర్లలో 3 పిల్లర్లు కుంగాయని రాద్ధాంతం చేస్తున్నారు. కమిషన్ పేరుతో కేసీఆర్ పై బురద చల్లే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని అణగదొక్కేందుకు కాంగ్రెస్, బీజేపీ ములాఖత్ అయ్యాయి. కమిషన్ల పేరుతో ఎంక్వైరీలతో కాలయాపన చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నాం చేసే ప్రయత్నాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతామన్నారు. 6 గ్యారంటీలు, 420 హామీల అమలు మరిచి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు, అన్ని వర్గాలకు అన్యాయం చేస్తోందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై పూటకో మాట చెబుతూ బీసీలకు అన్యాయం చేసిందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# గణనాధునికి ప్రత్యేక పూజలు

– ఘనంగా అన్నదాన కార్యక్రమం





**చౌటుప్పల్ సెప్టెంబర్ 01 (సాక్ష్యం )** ప్రతి పనిలో విఘ్నాలను తొలగించి.. విజయం సిద్ధించేలా ఆశీర్వదించే స్వామి విఘ్నేశ్వర స్వామి అని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులో, శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్– వాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏసిపి మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మధకుమార్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద గళ్ళ సతీష్ గౌడ్, మాజీ గ్రంధాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బడుగు మాణిక్యం, బిఆర్ఎస్ యువజన నాయకులు తోర్పునూరి నరసింహ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్, ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ పాత్రికేయులతో కలిసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పాత్రికేయులు, పుర ప్రజలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయం ముట్టడికి

# నేపథ్యంలో ముందుస్తు అరెస్టులు చేపట్టిన ఓయూ పోలీసులు




**సికింద్రాబాద్, సెప్టెంబర్ 1 (సాక్ష్యం) ....** బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్, ఇతర విద్యార్థి సంఘాలు కేంద్ర ప్రభుత్వాలకు బీసీలపై ఎటువంటి చిత్తశుద్ధి లేదని బీసీ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు ఆరోపించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పలువురు బీసీ నేతలను ఆయా ప్రాంతాల్లో అరెస్టు చేశారు అందులో భాగంగా ఓయూ పోలీసులు కొమ్మనబోయిన సైదులు తో పాటు పలువురిని స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీ బిల్లు,ఆమోదం తెలిపి రాష్ట్ర పతి కి పంపడం జరిగిందని కేంద్ర ప్రభుత్వపై ఒత్తిడి తేవడంలో రాష్ట్ర తెలంగాణ బీజేపీ ఎంపిలు విఫలం అయ్యారని ఆయన ఆరోపించారు. రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పిస్తూ 9వ షెడ్యూల్‌లో చేర్చకుండా బీసీలకు బిజెపి ద్రోహం చేస్తుందన్నారు. కేంద్రం ప్రభుత్వం తమిళనాడు తరహా రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్‌ను ఎత్తివెయ్యడమే శాశ్వత పరిష్కారం అని పేర్కొన్నారు. 2019 లో ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ లను కేంద్రం ప్రభుత్వం అమలు చేసిన విధానమే తెలంగాణ రాష్ట్ర బీసీ 42 శాతం బిల్లు ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రభుత్వం బీసీ బిల్లును అమలు చేయకుంటే తెలంగాణ బీజేపీ ఎంపీ లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీ లు బీసీ బిల్లును కేంద్రం అమలు చేయడంలో ఒత్తిడి తేవడంలో విఫలం అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు బి సి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు (టి ఎస్ పి) తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు. ఈ కార్యక్రమంలో బారి అశోక్ కుమార్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరబోయిన లింగయ్య, టి ఎస్ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూషణ్, వి జె ఎస్ విద్యార్థి సంఘ%శీ% ఓయూ ప్రెసిడెంట్ కదారి రమేష్ యాదవ్, తెలంగాణ ముదిరాజ్ విద్యార్థి సంఘ%శీ% నాయకులు కోల శేఖర్,బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఓయూ నాయకులు శ్రీధర్,వెంపడి అభిలాష్, శంకర్,గౌడ విద్యార్థి సంఘము అధ్యక్షులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో హ్యూమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో క్యాంపస్ నియామకపు డ్రైవ్






**సికింద్రాబాద్, సెప్టెంబర్ 1 (సాక్ష్యం)...** ఉస్మానియా విశ్వవిద్యాలయం, హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో, అరాజెన్ లైఫ్ సైన్సెస్ సంస్థ ఎంఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ) విద్యార్థుల కోసం క్యాంపస్ నియామక డ్రైవ్‌ను సోమవారం సిఎఫ్ఆర్డీ భవనం, ఇ–క్లాస్‌రూమ్, ఓయూ క్యాంపస్ లో నిర్వహించింది. ఈ నియామక డ్రైవ్‌ను ప్రొఫెసర్ జి. విజయ చరణ్, డైరెక్టర్, హెచ్ సి డి సి ఓయూ మరియు సంస్థ సీనియర్ హెచ్ఆర్ అధికారులు ప్రారంభించారు. ప్రొఫెసర్ విజయ చరణ్ సంస్థ ప్రతినిధులు మరియు విద్యార్థులను ఆత్మీయంగా ఆహ్వానించారు. నియామక డ్రైవ్‌లో విద్యార్థులు చూపించిన ఆసక్తి, కృషి మరియు చురుకైన పాల్గొనుటకు ప్రశంసలు తెలిపారు. అభ్యర్థులు ఎంపిక ప్రక్రియలో విజయాన్ని సాధించి, విజయవంతమైన వృత్తి మార్గాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. 100 మందికి పైగా విద్యార్థులు ఈ డ్రైవ్‌లో పాల్గొన్నారు. డాక్టర్ యు. సూర్యవల్లి, కోఆర్డినేటర్, హెచ్సిడిసి ఈ అవకాశాన్ని విద్యార్థులకు అందించినందుకు అరాజెన్ లైఫ్ సైన్సెస్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. నియామక ప్రక్రియలో ప్రి%–%ప్లేస్‌మెంట్ టాక్, రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్ మరియు వ్యక్తిగత ఇంటర్వ్యూలు జరిగాయి. నియామక ఫలితాలను త్వరలో ప్రకటించనున్నారు.

# ఓయూలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**సికింద్రాబాద్, అక్టోబర్ 1(సాక్ష్యం)..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ (టీఎస్యూ) రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ అంజి మండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాక ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ కోరుతున్నట్లు అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దిష్టిబొమ్మను ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాల ఎదుట టీఎస్ఈయూ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా నల్గొండ అంజి మాట్లాడుతూ రైతులకు కనీసం యూరియా అందించలేని దారుణమైన స్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. ఎరువుల దుకాణాల ముందు రైతులు పడిగాపులు పడాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటూతోచని స్థితిలో రైతులు వ్యవసాయం వదిలి రోడ్డెక్కుతున్నారని వాపోయారు. విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను గద్దెనెక్కిన తరువాత పూర్తిగా మరిచిపోయారని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైందని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ప్రకటనకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. వీటన్నింటి నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు కుటిల యత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని హితవు పలికారు. లేనిపక్షంలో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన

– ప్రభుత్వం వెంటనే రైతులకు యూరియా సరఫరా చేయాలి

– వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ లో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై వందల సంఖ్యలో రైతులు ఆందోళనకు దిగారు. జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఫలితంగా వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. పంటలు సాగు చేసి యూరియా లభించక ఎందుకు పనికిరాకుండా పోయే పరిస్థితి ఏర్పడిందని, దాదాపు నెల రోజులకు పైగా యూరియా కోసం తిరుగుతున్న ఒక్క బస్తా యూరియా కూడా ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకెంతకాలం యూరియా కోసం ఇబ్బంది పడాలంటూ రైతులు ప్రభుత్వ తీరును తీవ్రస్థాయిలో తప్పుపడుతున్నారు. తక్షణం ప్రభుత్వాలు స్పందించి యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కొనసాగిస్తున్నారు. పోలీసులు అధికారులు రైతులను సముదాయించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ యూరియా ఇస్తే తప్ప ఆందోళన విరమించేది లేదంటూ రైతులు భీష్మిస్తున్నారు. సుమారు మూడు గంటల పాటు ధర్నా చేశారు.

## కార్యకలాపాల నిర్వహణలో భద్రత పై సమీక్ష నిర్వహించిన

# దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ




**సికింద్రాబాద్, సెప్టెంబర్ 1 (సాక్ష్యం)....** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని సోమవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో నిర్వహించారు. ఈ సమీక్షాసమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ జోన్ లోని సున్నితమైన ప్రదేశాలలో భద్రతా చర్యలపై వ్యూహాత్మక ప్రాధాన్యతనిచ్చారు, వాటిలో రైలు షంటింగ్ చేసేటప్పుడు మరియు పట్టాలు తప్పకుండా భద్రతకు సంబందించిన నివారణ మార్గదర్శకాలు

- **వంతెనలు మరియు సొరంగాల నిర్మాణ సమగ్రత**
- **సిగ్నల్ దృశ్యమానత మరియు అలారం వ్యవస్థలు**
- **ట్రాక్ బ్లాంకెటింగ్ మరియు బ్యాలస్టింగ్**
- **అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికి అన్ని భద్రతకు అవసరమైన పరికరాల సంసిద్ధత**

వరదలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్న రోడ్ అండర్ బ్రిడ్జిలు (ఆర్యుబి లు) పై ప్రత్యేక శ్రద్ధ సారించబడింది ,భద్రతా చర్యలను బలోపేతం చేయడానికి, సిగ్నలింగ్ వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి మరియు బలమైన హెచ్చరిక విధానాలను నిర్ధారించడానికి ఆదేశాలు ఇవ్వబడ్డాయి. జనరల్ మేనేజర్ భద్రతా ప్రమాణాలను పెంచడానికి, కీలకమైన ప్రదేశాలలో 24 గంటల పర్యవేక్షణ మరియు తరచుగా తనిఖీలు నిర్వహించాలని, సున్నితమైన ప్రదేశాలలో మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, ఖచ్చితమైన మరియు తాజా కార్యాచరణ ప్రణాళికాలను నిర్వహించాలని, భద్రతకు సంబంధించిన అన్ని కార్యకలాపాల కోసం రైల్వే బోర్డు మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, భద్రతా కేటగిరీ సిబ్బందికి సమూహ సమావేశాలు మరియు వ్యక్తిగత కౌన్సెలింగ్‌తో సహా సిబ్బంది సెన్సిటైజేషన్ కార్యక్రమాలను అమలు చేయాలని ఆదేశించారు. జనరల్ మేనేజర్ సూపర్‌వైజర్లు క్షేత్ర స్థాయి కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఏదైనా సమస్యను తక్షణమే పరిష్కరించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని పేర్కొన్నారు. ఏదైనా భద్రతా కార్యకలాపాలు చేపట్టడంలో రైల్వే బోర్డు మార్గదర్శకాలను పాటించాలని కూడా ఆయన అధికారులకు సూచించారు. భద్రతా విభాగ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, వారికి అవగాహన కల్పించడం కోసం గ్రూప్ సమావేశాలు వ్యక్తిగత కౌన్సెలింగ్ సెషన్‌ల ద్వారా సూచనలతో ఆయన సమావేశాన్ని ముగించారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం: ఏడి నాగిరెడ్డి




**సిర్గాపూర్ సెప్టెంబర్ 01(సాక్ష్యం )** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో త్రీ ఫేజ్ కరెంట్ కొరకు రైతులు ఆదివారం ఆందోళన చేపట్టిన శీర్షికలో ప్రచురితమైన విషయం పై ఎలక్ట్రికల్ ఏడి నాగిరెడ్డి స్పందించి రైతులకు నాణ్యమైన త్రీ ఫేజ్ విద్యుత్ ను అందింస్తామని అన్నారు. దీనితో రైతులు పంట పొలాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. దీనితో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడ్పల్ ఎం.యాదవ్ రెడ్డి, లైన్మెన్ ఖాజా మియా, రైతులు బి.హన్మంత్ రెడ్డి, ఎం.మనోహర్ రెడ్డి, ఓ.నారాయణ్ రెడ్డి, ఎం.నారాయణ్ రెడ్డి, ఎం.నారాయణ, సిహెచ్.రాజా మల్లయ్య, పెంట రెడ్డి, హన్మంతు, రహీమ్ సాబ్, సంగ్రామ్ నాయక్, బి.సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్‌ను గాని బీఆర్ఎస్‌ను గాని ఏమీ చేయలేరు

– మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**చౌటుప్పల్, సెప్టెంబర్ 01 (సాక్ష్యం )** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను బధనాం చేయడం కోసం కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్, గోష్ కమిటీ విచారణ రిపోర్టు పేరుతో అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం రాద్ధాంతం చేయడం, కేసును సిబిఐ కి అప్పగించడాన్ని నిరసిస్తూ సోమవారం చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారిపై బిఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ నిరసన బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్ స్టేషన్ కు ఎదురుగా జాతీయ రహదారిపై బైఠాయించారు. జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించడంతో ట్రాఫిక్ కు కొంత అంతరాయం ఏర్పడింది. దీంతో చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడకు చేరుకొని బైటాయించిన బీఆర్ఎస్ శ్రేణులను బలవంతంగా తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీలో మంత్రుల దాడిని మాజీ మంత్రి హరీష్ రావు అభిమాన్యుని వలె ఎదుర్కొన్నాడన్నారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ ను గాని బీఆర్ఎస్ ను గాని ఏమీ చేయలేరన్నారు. బిఆర్ఎస్ ఏ కార్యక్రమం తలపెట్టిన కాంగ్రెస్ అడ్డుకోవాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికొదిలేసి, కేవలం కాళేశ్వరం కమీషన్ల పేరిట కేసీఆర్ ను ఇబ్బంది పెట్టడానికి రాజకీయ కక్షతో వ్యవహరిస్తున్నారన్నారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ పీసీ ఘోష్ కమీషన్ ఇచ్చిన 600 పేజీల నివేదికను కేవలం 60 పేజీలుగా మార్చి, కేసీఆర్ పై తప్పుడు ఆరోపణలు మోపడం పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం మానేసి, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రతీకారానికి పరిమితమైపోయిందన్నారు. రైతులు ఎరువుల కోసం, యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు, గోదావరి జలాలను రైతులకు అందిస్తామని ఒకపక్క చెప్తూనే మరో ప్రక్క కాళేశ్వరం మూడు పిల్లర్లు కృంగినంత మాత్రాన రిపేరు చేయించకుండా పూర్తిగా కాళేశ్వరం ప్రాజెక్టునే పనికిరాదని చెప్తున్నారని, ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మరోసారి ప్రజలను మభ్య పెట్టడం కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు విషయాన్ని ముందుకు తీసుకు వచ్చిందని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ విజయడంకా మోగిస్తుందని, కాంగ్రెస్ కు పరాభవం తప్పదని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు తొర్పునూరి నరసింహ గౌడ్, నాయకులు బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, చౌట వేణుగోపాల్, కొత్త పర్వతాలు యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, ఊడుగు మల్లేశం, కర్నాటి వెంకటేశం, సుర్వి యాదయ్య గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, ఆల్మాస్పేట కిష్టయ్య, ఆందోజు శంకరాచారి, సుర్కంటి శంకర్ రెడ్డి, నల్పరాజు రమేష్, కొయ్యడ శేఖర్, ఆరుట్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

**పరిపాలనా దక్షత ఆయనకున్న ప్రత్యేకత**

**చంద్రబాబు 30 ఏళ్ల సిఎం ప్రస్థానంపై పవన్ అభినందనలు**

అమరావతి,సెప్టెంబర్1(సాక్ష్యం): పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు.
హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ–కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ– ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు–, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు–వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వరలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

## ఓఎమ్మార్ షీట్‌లో తప్పులుచేయొద్దు

ఏ చిన్న తప్పు చేసినా చదువు వృథా
అభ్యర్థులకు ఎపిపిఎస్సీ సెక్రటరీ సూచన

విజయవాడ,సెప్టెంబర్1(సాక్ష్యం): అభ్యర్థులు పరీక్ష హాల్లో ఓఎమ్మార్ షీట్ లో చేసే చిన్న, చిన్న పొరపాట్లే వారి జీవితాలను తారుమారు చేస్తాయనే విషయాన్ని తెలుసుకుని ఓఎమ్మార్ షీట్ ను సక్రమంగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు తెలిపారు. ఏపీపీఎస్సీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు మాట్లాడుతూ అభ్యర్థులు పరీక్ష హాల్లో ఏ చిన్న తప్పు చేసినా వారి శ్రమ వృథా అవుతుందని, లక్షల మంది పరీక్ష రాస్తున్నారనే విషయం గుర్తించుకోవాలన్నారు. ఈ నెల 7 వ తేదీన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష నిర్వహించనున్నామన్నారు. అభ్యర్థులకు ఏబీసీడీ సిరీస్ లలో ఏదో ఒకదాన్ని ఎంపిక చేసిన ప్రశ్నాపత్రం అందిస్తామన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఒఎమ్ఆర్ షీట్ ను జాగ్రత్తగా నింపాల్సి ఉందన్నారు. అభ్యర్థులు తప్పులు చేస్తే ఒఎమ్ఆర్ షీట్ ఇన్ వాలిడ్ అవుతుందని, దిద్దినా, కొట్టివేసినా, గోళ్లతో చెరిపివేసినా, వైట్ నర్ పెట్టినా ట్యాంపరింగ్ అయినట్లు– ఏపీపీఎస్సీ భావిస్తుందన్నారు. ట్యాంపరింగ్ చేసిన ఒఎమ్ఆర్ షీట్లను పరిగణన లోనికి తీసుకోవడం జరగదన్నారు. ఏపీపీఎస్సీ నిర్వహించే ఆయా పరీక్షల్లో అభ్యర్థులు ఏవిధమైన పొరపాట్లు– లేకుండా ఓఎమ్మార్ షీట్ ను పూర్తి చేయాలని, ఎక్కువ మంది ఓఎమ్మార్ షీట్స్ లలో పొరపాట్లు– చేస్తున్నారన్నారు. ఓఎమ్మార్ షీట్స్ పూర్తి చేయటానికి బ్లాక్ లేదా బ్లూ పెన్స్ ను ఉపయోగించి మాత్రమే పూర్తి చేయాలన్నారు. ఫారెస్ట్ ఉద్యోగాల పరీక్ష ల్లో నెగెటివ్ మార్కులు ఉన్నాయి కాబట్టి అభ్యర్థులు జాగ్రత్తగా ఆలోచించి సమాధానాలు ఆయా వృత్తాల్లో నింపాలన్నారు. గ్రూప్–1, గ్రూపు–2 పరీక్షలకు సంబంధించిన కోర్టు సమస్య పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, క్వాలిఫికేషన్ కు సంబంధించి వివాదం పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. కోర్టుల్లో కేసుల పెండింగ్ వల్ల డిప్యూటీ– ఈవో, ఎఫ్ఆర్వో ఫలితాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 1600 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్లు ఇచ్చిందన్నారు. ఈ నెలాఖరుకు వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి మరో 16 నోటిఫికేషన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. పారదర్శకంగా వాల్యుయేషన్ పూర్తి చేసి ఫలితాలు విడుదల చేస్తామన్నారు. కోర్టుల్లో కేసుల ఉండటం వల్ల పరీక్షా ఫలితాలు ప్రకటించటం ఆలస్యం అవుతుందన్నారు. సోషల్ మీడియాలో ఏపీపీఎస్సీ పై తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని, అది కరెక్ట్ కాదన్నారు. మహిళా రిజర్వేషన్ (హారిజాంటల్) కు సంబంధించి వివాదం వల్ల కొన్ని పోస్టుల ఫలితాలు సిద్ధంగా ఉన్నా ప్రకటించలేకపోతున్నామని కార్యదర్శి రాజబాబు తెలిపారు. కార్యక్రమంలో ఏపీపీఎస్సీ అడిషనల్ సెక్రటరీ ఐఎన్. మూర్తి, జాయింట్ సెక్రటరీ లు కేవీ ప్రసాద్, జీకే ప్రసూన లు పాల్గొన్నారు

## బంగాళాఖాతంలో ఏర్పడనున్న మరో అల్పపీడనం

అప్రమత్తంగా ఉండాలని ఐఎండి హెచ్చరిక

విశాఖపట్నం,సెప్టెంబర్1(సాక్ష్యం): బంగాళాఖాతంలో రాబోయే 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం ఐఎండీ వెల్లడించింది. మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలకు భారీ నుంచి అతిభారీ వర్ష సూచన ఉన్నట్లు– పేర్కొంది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. శుక్రవారం మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేసింది. ఇదిలావుంటే ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలోని తమ్మిలేరు జలాశయానికి వరదనీరు పోటెత్తుతుందని తమ్మిలేరు జలాశయం ఇరిగేషన్ ఏఇ లాజర్ బాబు తెలిపారు. సోమవారం ఏఇ లాజర్ బాబు మాట్లాడుతూ ... తమ్మిలేరు జలాశయం ప్రస్తుత నీటిమట్టం 348.8 ఉండగా, ఇన్‌ఫ్లో 1800 క్యూసెక్కులు ఉండగా 3000 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నట్లు– తెలిపారు. తమ్మినేని జలాశయం పరీవాహ ప్రాంతాలు ధర్మాజీగూడెం గొల్లపూడిలోపుడి బలివే, ఏలూరు జలాశయం చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే లక్ష్యం

**సంపద సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాలు అమలు**

**రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు**

**అన్నమయ్య జిల్లాలో పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు**

అన్నమయ్య,సెప్టెంబర్1(సాక్ష్యం): రాజకీయ జీవితంలో తాను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు. రతనాల సీమ. పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే మా లక్ష్యం అన్నారు. సంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలనేదే తన ఆశయమన్నారు. ఎవరైనా పింఛను తీసుకోకున్నా తర్వాతి నెల అందిస్తున్నామని చెప్పారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మునక్కాయలవారిపల్లెలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగురాలు సుమిత్రమ్మకు పింఛన్ డబ్బులు అందించారు. అనంతరం ఏర్పాటు– చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అభివృద్ధి జరగాలి.. ఆదాయం పెరగాలని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు సాధ్యం. రాష్ట్ర విభజన తర్వాత మనకు అనేక కష్టాలు వచ్చాయి. 2014–19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చిందన్నారు. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కూడా ఎంతో విజ్ఞత చూపించారు. దేశాభివృద్ధికి ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తెస్తున్నారు. దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలక పాత్ర పోషించాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఉన్నత విద్య, ఉపాధి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళు_న్నారు. గత పాలకులు అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారు. వైకాపా హయాంలో అనర్హులు కూడా దివ్యాంగుల పింఛను తీసుకున్నారు. నిజమైన దివ్యాంగులకు మేం న్యాయం చేస్తాం. అనర్హులు పింఛను తీసుకోకుండా ప్రజలే ఆపాలి. గత పాలకులు రాయలసీమలో రక్తం పారించారు. మేం వచ్చాక సాగునీరు పారిస్తున్నాం.

ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే వాళ్లకు చివరి రోజు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతీస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కష్టాల్లో ఉన్న మామిడి రైతులను మేం ఆదుకున్నాం. మామిడికాయలు రోడ్డుపై పోసి వైకాపా నేతలు డ్రామాలు ఆడారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టేముందు పదిసార్లు ఆలోచించాలి. కడప, రాజంపేట మీదుగా కోడూరుకు నీళ్లు తీసుకెళ్తాం. రాజంపేటలో వ్యవసాయం తగ్గింది. ఉద్యానపంటలు, డెయిరీ, పశుసంపద బాగా పెరిగింది.' అని చంద్రబాబు అన్నారు. వైకాపా ఎమ్మెల్యలకు సీఎం చంద్రబాబు సవాల్ విసిరారు. ఆ పార్టీ నేతలు మొన్నటివరకు సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారని, అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమా.. అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని అన్నారు. మొన్న జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధం. వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధం అని చంద్రబాబు సవాల్ విసిరారు.



# బీహార్ ఎన్నికల కోసమే రాహుల్ వ్యాఖ్యలు

**సమాజం రాహుల్‌ను తిప్పి కొడుతుంది**

**ఓట్ చోరీ పేరుతో రాజకీయ లబ్ధికి యత్నం**

**బిజెపి శ్రేణులు ఇలాంటివారిపట్ల అప్రమత్తంగా ఉండాలి**

**రాజమండి సదస్సులో బిజెపి అధ్యక్షుడు మాధవ్**

రాజమహేంద్రవరం, సెప్టెంబర్1(సాక్ష్యం): బీహార్ ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ తల్లి పట్ల నీచంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ వ్యాఖ్యలను సమాజం కచ్చితంగా తిప్పి కొడుతుందని హెచ్చరించారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని దేశవ్యాప్తంగా డిమాండ్ వినిపిస్తోందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆందోళన చెంది ప్రతిరోజూ అబద్దాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు పీవీఎన్ మాధవ్. ఓటు– చోరీ అనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చిన రాహుల్ గాంధీ.. ఏ విషయాన్ని బయట పెట్టలేకపోయారని విమర్శించారు. సోమవారం రాజమండ్రిలో పీవీఎన్ మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సారథ్యం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 19 జిల్లాల్లో పర్యటించానని తెలిపారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లాకు చేరుకున్నానని చెప్పుకొచ్చారు. అత్యంత ప్రాశస్తం, తెలుగు భాషకు పుట్టినిల్లు, కందుకూరి వీరేశలింగం లాంటి వ్యక్తులు నడయాడిన నేల రాజమహేంద్రవరానికి రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఉద్ఘాటించారు పీవీఎన్ మాధవ్. సాహిత్య స్వాతంత్య్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ అనేక చోట్ల సారథ్యం కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. రాజమండ్రి పుష్కరాలకు టూరిజం పరంగా ఇప్పటికే కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్, సీఎం చంద్రబాబు టూరిజం ఆధ్వర్యంలో ఢిల్లీలో కూడా సమావేశం నిర్వహించారని గుర్తుచేశారు. కుంభమేళా తరహాలోనే రాజమండ్రి పుష్కరాలకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. రాజమండ్రి పుష్కరాలకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సహకారం అందిస్తోందని వెల్లడించారు. రాజమండ్రి హేవ్ లాక్ బ్రిడ్జి పర్యాటక అభివృద్ధికి రూ. 147 కోట్లు– మంజూరయ్యాయని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఇకపోతే రాష్ట్రంలో భాజపాను గ్రామగ్రామాన తీసుకెళ్లి పటిష్ఠం చేసేందుకు ఒక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని పీవీఎన్ మాధవ్ తెలిపారు. రాజమహేంద్రవరంలో జిల్లా స్థాయి విస్తృతసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మన పార్టీ, మన జెండా' పేరుతో గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఉన్నాం కానీ, సరైన ప్రాతినిధ్యం లేదనే అభిప్రాయం మూడు పార్టీల కేడర్‌లో ఓ అభిప్రాయంఉంది. కూటమిలో సముచిత స్థానం, స్థానిక ఎన్నికల్లో పదవులు తెచ్చుకోవాల్సిన అవసరముంది. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో నాయకులు కింగ్‌తో పాటు కింగ్‌మేకర్ కావాలి. ప్రజాక్షేత్రంలో పార్టీ నాయకులు తిరిగి ప్రజల సమస్యలకు పరిష్కారం విషయంలో చొరవ చూపాలి. కేంద్ర, రాష్ట్ర కూటమిప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వచ్చే రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు–బడి ఉంది. ఇప్పటికే రూ.15వేల కోట్లు– నిధులు ఇచ్చింది. జాతీయ రహదారులు, ఫ్లైఓవర్ బ్రిడ్జ్‌లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టాం. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి నిధులు ఇస్తోంది. మోదీ 11 ఏళ్ల పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. దేశానికి కాంగ్రెస్ తీరని అన్యాయం చేసింది. రాహుల్ గాంధీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు. ప్రధాని మోదీ తల్లిని రాహుల్ గాంధీ విమర్శించడం చూస్తే ఆయన రాజకీయానికి అర్హుడా అనిపిస్తుంది. మరోవైపు పిల్ల కాంగ్రెస్ వైకాపా గత ఐదేళ్లల్లో రాష్ట్రాన్ని దోచేసిందని మాధవ్ విమర్శించారు. మూల సిద్ధాంతం వదలకుండా నాయకత్వ పటిమతో, సమగ్ర విధానాలతో భాజపా ముందుకెళ్తోందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. 1980లో కేవలం రెండు స్థానాల నుంచి ప్రారంభమై, అధికారానికి చేరువైన భాజపా ప్రస్థానంలో కార్యకర్తల భాగస్వామ్యం ప్రధానమని చెప్పారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీఏకు 324సీట్లు– వస్తాయని ఇండియా టు–డే మూడ్ ఆఫ్ సర్వే తేల్చిందని, ఇప్పటికీ మోదీ పట్ల 58శాతం ప్రజలు విశ్వాసం కనబరుస్తున్నట్లు– తేలిందని అన్నారు. అధికరణం రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి ఎన్నో సాహసోపేత నిర్ణయాలు మోదీ తీసుకున్నారు. 500 ఏళ్లకుపైగా ఎదురుచూస్తున్న అయోధ్యలో రామ మందిర నిర్మాణం కూడా జరిగింది. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటామని మోదీ ప్రకటించి ఆ మేరకు కార్యక్రమాలు చేస్తున్నారు. రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన ఘనత భాజపా కార్యకర్తలకే దక్కుతుంది.మాధవ్ చేపట్టిన పర్యటన అభినందనీయం. ఆయనకు అందరూ అండగా ఉండి పార్టీని పటిష్ఠం చేయాలని అన్నారు.



# ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలి

విజయవాడ, సెప్టెంబర్1(సాక్ష్యం): ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని, సమస్య పరిష్కారంలో ఉదాసీనతను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై సస్పెన్షన్ వేటు– తప్పదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మిశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని, ప్రజల సమస్యల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజల జీవితాలతో ముడిపడిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషిచేయాలని ఆదేశించారు.
ఎండార్స్‌మెంట్ ఇచ్చేసి చేతులు దులుపుకుంటే సహించేది లేదని... తప్పనిసరిగా సమస్యకు సరైన విధంగా పరిష్కారం చూపాల్సిందేనని స్పష్టం చేశారు. మీ నిర్లక్ష్యం, ఉదాసీనత ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని, అర్జీలను సరైన విధంగా పరిష్కరించలేనంత సమయం లేదా? రోజులో ఒక్క గంట అర్జీల పరిష్కారంపై పెడితే అద్భుతమైన ఫలితాలు వచ్చి, ప్రభుత్వం ఆశించినట్లు– ప్రజల్లో సుపరిపాలనపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే పలుమార్లు సూచనలు చేశానని.. ఇకపై ఉపేక్షించనని, మీ తీరు మారకుంటే నా తీరు మార్చుకుంటానని జిల్లా కలెక్టర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు.
ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ లో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ నూతన ఒరవడిని అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్‌కు అర్జీదారుడు వారి సమస్యను నేరుగా వేదిక వద్ద ఉన్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్వోలను కలిసి అర్జీలను సమర్పించి వారి సమస్యలను విన్నవించుకునేవారు. అర్జీదారుని సమస్యను విని పరిష్కారం కోసం సంబంధిత జిల్లా అధికారులను పిలిచి అర్జీలను అప్పగించేవారు. ఇప్పటి నుంచి నిర్వహించే పీజీఆర్ఎస్ ఇందుకు భిన్నంగా కొనసాగింది. అర్జీదారుడు వారి అర్జీలను నమోదు చేసుకొని ముందుగా సమస్యకు సంబంధించిన జిల్లా అధికారిని కలిసే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. అర్జీదారుని సమస్యపై సంబంధిత జిల్లా అధికారి అర్జీదారుడుకు ఎదురైన సమస్యకు గల మూల కారణం తెలుసుకుని సమస్య పరిష్కారం కొరకు ఇంతకు ముందు గ్రామ, మండల, డివిజన్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినదీ లేనిదీ తెలుసుకోవడంతో పాటు– సమస్య పరిష్కరించేందుకు కిందిస్థాయి అధికారులు చూపిన అలసత్వం లేదా ఇబ్బందులకు గురి చేయడం వంటి విషయాలను పరిశీలించి సమస్య పరిష్కారం ఏ స్థాయిలో చేయవలసి ఉన్నదో క్షుణ్ణంగా పరిశీలించి ఇందుకు సంబంధించి సమగ్ర వివరాలను అర్జీలో నమోదు చేసి చర్యల నిమిత్తం అర్జీదారుడు జిల్లా కలెక్టర్‌ను కలిసే విధంగా పీజీఆర్ఎస్‌లో మార్పులు తీసుకువచ్చారు. ఈ మార్పు వల్ల కింది స్థాయి నుండే సమస్య పరిష్కారంలో ఉన్న ఇబ్బందులు తెలుసుకోవడంతో పాటు– సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం అర్జీదారులలో కల్పించేందుకు వీలవుతోంది. కార్యక్రమంలో మొత్తం 92 అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్జీకి సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు అర్జీదారుడు చెప్పే విషయాన్ని ఓపిగ్గా వినాలని సమస్య పరిష్కారంలో కింది స్థాయిలో జరుగుతున్న జాప్యాన్ని, అలసత్వం, ఆర్జీదారుడు పడుతున్న ఇబ్బందులు వంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంతవరకు జిల్లా అధికారుల స్థాయిలోనే పరిష్కారం చూపాలన్నారు.

## కేసీ గుప్తా విగ్రహానికి నివాళులర్పించిన వాసవి క్లబ్




**కోదాడ సెప్టెంబరు 1( సాక్ష్యం )** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా 106 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం కోదాడలోని హుజూర్నగర్ రోడ్ లో కేసి గుప్తా విగ్రహానికి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఆర్ సి బెలిదే భరత్ కుమార్, డి ఐ చల్లా లక్ష్మీనరసయ్య, డిపిఓ బండారు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు చుండూరు నాగమల్లేశ్వరరావు, చిత్తలూరి భాస్కరరావు ,గౌరవ సలహాదారులు దేవరశెట్టి శంకర్రావు, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు రాయపూడి వెంకటనారాయణ పాల్గొన్నారు.

### బిలీఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, అధినేత్రి
## మేడెంపూడి రమాజ్యోతి పుట్టినరోజు సందర్భంగా దుప్పట్ల పంపిణీ

– కంచుకోమ్ముల శంకర్





**కోదాడ సెప్టెంబరు1: (సాక్ష్యం)** ఖమ్మం బిలీఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, అధినేత్రి, మేడెంపూడి రమాజ్యోతి పుట్టిన రోజు సందర్భంగా కంచుకోమ్ముల శంకర్ ఆధ్వర్యంలో సోమవారం కోదాడ పట్టణంలో రాజీవ్ నగర్ లో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నం పాకెట్లు పంపిణీ చేశారు. సందర్భంగా కంచుకోమ్ముల శంకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బిలీఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, అధినేత్రి, మేడెంపూడి రమాజ్యోతి పుట్టిన రోజు సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే సంవత్సరం కూడా బిలీఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, అధినేత్రి, మేడెంపూడి రమాజ్యోతి పుట్టిన రోజు సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేస్తామన్నారు.

## శ్రీగణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ నలంద స్ట్రీట్‌లో అన్నదానం








**కోదాడ సెప్టెంబర్ 1( సాక్ష్యం)** కోదాడ పట్టణంలోని నలంద స్ట్రీట్ లో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడారు. గత 14 సంవత్సరాల నుండి వినాయకుని ఉత్సవాల నిర్వహించుకొని ఈ సంవత్సరం తోటి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహా అన్నదాన నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలలో పాల్గొన్న సంజయ్ దాస్ గౌడ్ సాత్విక దంపతులు




**చిట్యాల సెప్టెంబర్ 01 (సాక్ష్యం)** నల్లగొండ జిల్లా ఖూదబక్షపల్లి గ్రామంలో నవ యువ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ సాత్విక దంపతులు కూతురు క్రీంకార తదనంతరం మూడు సంవత్సరాలు నుండి గణేష్ విగ్రహాన్ని యూత్ సభ్యులకు అందజేస్తున్న సంజయ్ దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పందుల పండు గౌడ్,పాలకూర యాదయ, పల్లె మహేందర్, అయితగోని జంగయ్య, పాలకూర వెంకటేష్, మాధగోని స్వామి, సిరాగోని వెంకటేష్, బుర్రకళ లింగం,పాలకూర నవీన్, ఎరజాల జాగనాధ్, బోయపల్లి మహేష్, గోల్కొండ శివ, కారింగు రమేష్,ఎరజాల గోపాలకృష్ణ, బుచ్చల మహేందర్, పందుల నవీన్, గోల్కొండ సాయి, పందుల ప్రవీణ్, గోల్కొండ ప్రవీణ్, పందుల బన్నీ,కారింగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలి

– జిల్లా ఇన్చార్జి మంత్రికి వినతిపత్రం అందజేసిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి



**నర్సంపేట సెప్టెంబర్ 1(సాక్ష్యం న్యూస్ ) :** నెక్కొండను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నెక్కొండను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని హైదరాబాదులో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం లోనే ఏకైక రైల్వే స్టేషన్ ఉన్న నెక్కొండ మండలం వరంగల్ జిల్లాలోని అతిపెద్ద మండలం నెక్కొండ అయినప్పటికీ నెక్కొండ పట్టణం మున్సిపాలిటీ కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రతిపాదనలు పంపిన నెక్కొండ పట్టణాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయలేదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి ని ఒప్పించి ఏర్పాటు చేయాలని మంత్రి ని కోరారు.

## భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన ఎల్ఐసి

– పెట్టుబడి 5 కోట్లు లాభం 7324.34 కోట్లు ఎల్ఐసి ఘనత తొర్రూరు బ్రాంచ్ మేనేజర్.. భూక్య సోములు

– 69వ ఎల్ఐసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సెప్టెంబర్ 01 సాక్ష్యం న్యూస్ తొర్రూరు ప్రతినిధి** 1956 సెప్టెంబర్ 1వ తేదీన భారతీయ జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి) ఆవిర్భావం సందర్భంగా భారత ప్రభుత్వం 5 కోట్లు పెట్టుబడి (మూలధనం)తో మొదలైన సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఐదు శాతం భారతీయ జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి)7324.34 కోట్లు డివిడెండ్ అందజేసిన ఘనత ఎల్ఐసి దేనని తొర్రూర్ బ్రాంచ్ మేనేజర్ భూక్య సోములు అన్నారు. సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేసి 69వ ఆవిర్భావ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...28 కోట్ల మంది పాలసీదారులు, 14,85,000 మంది మంది ఏజెంట్లతో, 2048 పైచిలుకు బ్రాంచ్ లతో ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని తెలిపారు. 56 లక్షల కోట్ల స్థిరాస్తులు, 48 లక్షల కోట్ల లైఫ్ ఫండ్ కలిగి భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిందని కొనియాడారు. భారతదేశంలో ఏకైక ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్, డెవలప్మెంట్ ఆఫీసర్లు ధరావత్ శంకర్, ఉపేంద్ర నరసింహారావు, కళ్యాణ్, శివశంకర్ లతో పాటు లియాఫీ1964 బ్రాంచ్ సెక్రటరీ పాశం రమేష్,ఉపాధ్యక్షులు బాణాల బిక్షపతి , సీనియర్ ఏజెంట్లు రేగూరి వెంకన్న,ఎల్ల గౌడ్, వెంకటేశ్వర్లు, రాంబాబు, రాజ్ కుమార్ ,హరికృష్ణ, కృష్ణమూర్తి,వెంకటేశ్వర్లు, మహిపాల్ రెడ్డి, నాగేశ్వరరావు సోమన్న స్వాతి సిబ్బంది యాకుబ్ పాషా,పాషా తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు కుంటలు కబ్జా చేస్తూ మాఫియుగా మారిన రియల్ ఎస్టేట్






**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 01( సాక్ష్యం న్యూస్ )** నాగలిగిద్ద మండలం వల్లూరు ముక్తాపూర్ మావినెల్లి లో గ్రామపంచాయతీ పరిధిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫార్మ ల్యాండ్ ఆదర్శించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శనగ సభ్యులు ఎం నర్సింలు మాట్లాడుతూ నాగలిగిద్ద మండలం వల్లూరు గ్రామపంచాయతీ లో '42 ,43 గల గల సర్వే నంబర్ సి ఆర్ ఆర్ ఫార్మ ల్యాండ్ వందల ఎకరాలు పేరుతో ఇమామ్ పటేల్ చెరువు కుంట చెక్ డ్యాము ను కూడా కబ్జా చేయడం జరిగింది అలాగే ముక్తాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 68 సర్వే నంబర్ లో గల మన ఊరు పేరుతో డిటిసిపి లేఅవుట పర్మిషన్ తీసుకోవడం జరిగింది అన్నట్టుగా పెద్ద బ్యానర్ వేసి వార వారం మీటింగ్ లో పెట్టి భోజనాలు ఏర్పాటు చేసి టూర్ పేరుతో హైదరాబాదు నుండి ప్రజలను తీసుకొచ్చి ఒక దగ్గర చూయించి ఇంకో దగ్గర రిజిస్ట్రేషన్ చేస్తున్నారు అలాగే గుంటలు లెక్క కొనుగోలు చేసిన వారికి మేము ఎర్రచందనం మొక్కలు పెంచి వాళ్లకు 50% లాభాలు ఇచ్చే విధంగా మా కంపెనీ చూస్తుందని చెప్పుకొచ్చారు మన ఊరు యజమాన్యం గతంలో ముక్తాపూర్ సంబంధించిన చెరువు ఏదైతే ఉందో దాన్ని కబ్జా చేయడం జరిగింది కబ్జా చేయడంతో ముక్తాపూర్ గ్రామస్తులు జంతువులు మేపడానికి వెళితే నీళ్లు తాగడానికి కూడా జంతువులకు కుంట లేకుండా పోయింద వారు ఆవేదన వ్యక్తం చేశారు దీంతోపాటు మావి నెల్లి అరవింద ఫామ్ ల్యాండ్ యజమాన్యం అక్రమంగా బోర్డులు పెట్టి ఒక దగ్గర ల్యాండ్ చూపించి మరో దగ్గర రిజిస్ట్రేషన్ చేస్తున్న పరిస్థితి ఉంది గతంలో మనూరు మండలం కు సంబంధించి శెల్గెర లో భూమి చూయించి నాగలిగించే మండలం పరిధిలో ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది ఆరోజు బాధ్యులతో మాట్లాడితే మాకు అక్కడ చూయించి ఇక్కడ రిజిస్ట్రేషన్ చేపిస్తున్నారని సిపిఎం నాయకులతో మాట్లాడడం జరిగింది ఇదేంటి అని అరవింద యజమానంతో మాట్లాడితే అది పొరపాటు అయింద మళ్లీ ఇలాంటి జరగావని చెప్పుకొచ్చారు అలాగే కొనుగోలు చేసిన వారికి వారి లాభాల కోసం మేము ఎర్రచందనం మలాబార్ చెట్లు పెంపకం చేస్తున్నామని వచ్చిన ఆదాయంలో 50% వారికి చెల్లిస్తామని చెప్పుకొచ్చారు మరి మావి నెల్లి గ్రామపంచాయతీ పరిధి సర్వేనెంబర్ 15లో ఉన్న అరవింద ఫార్మ ల్యాండ్ లో ఎలాంటి చెట్లు లేవు కదా ఇది మోసం చేయడమే కదా తక్కువ ధరలకు రైతుల దగ్గర తీసుకొని అధిక ధరలకు అమ్ముతూ మోసం చేస్తున్నారు ప్రజలను మోసం చేస్తూ వ్యాపారం చేస్తూ చెరువులు కుంటలు కబ్జా చేస్తూ ఇమామ్ పటేల్ చెరుకుంటసి ఆర్ ఆర్ ఫామ్ ల్యాండ్ యజమాన్యం తప్పు చేయడం జరిగిందని యజమాన్యంపాములెన్ డెవలప్మెంట్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ఇలాంటి యజమానులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గుంట లెక్క రిజిస్ట్రేషన్ ఆపాలని నాగలిగిద్ద ఎమ్మార్వో గారికి గతంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది చెరువులు కుంట కబ్ చేయిస్తున్న కూడా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏం చేస్తుంద ప్రశ్నించారు అంటే ఫామ్ ల్యాండ్ యజమాన్యాలు ఇచ్చే ముడుపుల కోసం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు పనిచేస్తున్నట్టు కళ్లకు కట్టినట్టు కనిపిస్తుందని అన్నారు ఇంత జరిగినా ఎందుకు ఇరిగేషన్ అధికారులు నిదుర మత్తుల్లో ఉన్నారో అర్థం కావడంలేదని అన్నారు ఇప్పటికైనా పై అధికారులు స్పందించే వల్లూరు సిఆర్ఆర్ ముక్తాపూర్ మన ఊరు అరవింద ఫార్మ ల్యాండ్ పేరుతో కుంటలు చెరువులు కఠిన చర్యలు తీసుకోవాలని వీటిపై ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కూడా స్పందించాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సిపిఎం కార్యదర్శి ఎన్ రమేష్ నాగలిగిద్ద మండలం సిపిఎం నాయకులు గణపతి శీను రాము శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

**వరంగల్ ( సాక్ష్యం న్యూస్) :** ప్రీ ప్రైమరీ తరగతులకు జిల్లా వ్యాప్తంగా గల ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానికి అనుమతులిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజు రోజుకూ తగ్గుతుండటం, విద్యార్థులను ప్రభుత్వ విద్యా వ్యవస్థ లోకి మొదటి నుండే తీసుకురావాలన్న ఆలోచనతోనే ప్రీ ప్రైమరీ తరగతుల ఏర్పాటుకు బీజం పడినట్లు సమాచారం. ప్రతి పాఠశాలలో 30 మందికి మాత్రమే అవకాశం ఇవ్వనున్నారు. యూకేజీ స్థాయిలో ఉండే ఈ సిలబస్ ను ఎన్.సీ.ఈ.ఆర్.టీ నిపుణులతో తయారు చేయించారు. నాలుగేళ్లు నిండిన వారికి ఏడాది పాటు కనీస అభ్యసన నైపుణ్యాలు నేర్పిస్తారు. అనంతరం వీరిని ఒకటో తరగతికి పంపిస్తారు.

**దరఖాస్తుల స్వీకరణ:**
2025-26 విద్యా సంవత్సరానికి గానూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా 32 పాఠశాలలను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. యూకేజీ స్థాయిలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు బోధించడానికి ప్రతి పాఠశాలకు ఒక ఇన్స్ట్రక్టర్, విద్యార్థుల కోసం ఒక ఆయాను తాత్కాలిక పద్ధతిలో నియమించనున్నారు. ఇంటర్ అర్హతతో ఇన్స్ట్రక్టర్ పోస్ట్ ఉండగా, ఆయాకు ఏడో తరగతిగా నిర్ణయించారు. సెప్టెంబర్ 6వ తేదీ మధ్యాహ్నం 4 గంటల లోగా స్థానిక ఏం.ఈ.ఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వీటికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆయా గ్రామ పంచాయతీ పరిధిలోనే నివాసం ఉన్న వారై ఉండాలన్న నిబంధన ఉంది. దరఖాస్తు సమర్పించేటప్పుడు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరై రెండు సెట్ల జిరాక్స్ ప్రతులను జత చేయవలసిందిగా సూచించారు. ఈ పోస్టుల ఎంపిక స్థానికత, మెరిట్ ఆధారంగా చేయనున్నారు.

**జిల్లా వ్యాప్తంగా 32 పాఠశాలలు:**
వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రీ ప్రైమరీ తరగతుల కోసం 32 పాఠశాలలు ఎంపికయ్యాయి. అందులో నర్సంపేట నియోజకవర్గానికి చెందినవి 18 ఉన్నాయి. డివిజన్ లో అత్యధికంగా దుగ్గొండి మండలం లో 6 పాఠశాలలు, నెక్కొండ 4, నల్లబెల్లి 3, చెన్నారావుపేట 3, ఖానాపురం 1, నర్సంపేట 1 ఉన్నాయి. వీటితో పాటుగా వరంగల్ లో 4, రాయపర్తి 4, ఖిలా వరంగల్ 2, పర్వతగిరి 1, సంగెం 1, గీసుకొండ 1, వర్ధన్నపేట 1 ఉన్నాయి. దరఖాస్తుదారులకు ఎలాంటి సందేహాలున్నా మండల విద్యాశాఖ అధికారి (ఎం.ఈ.ఓ ) కార్యాలయంలో సంప్రదించవచ్చు.

### ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిని మర్యాదపూర్వకంగా
## కలిసిన వరంగల్ ఎంపీ కావ్య



**వరంగల్ (సాక్ష్యం న్యూస్ ) :** సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని హైదరాబాద్‌లో ఎంపీల మద్దతు కోసం పర్యటించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ భేటీ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల, రాజ్యాంగ పరిరక్షణ పట్ల స్పష్టంమైన అవగాహన కలిగిన సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి అభ్యర్థిగా, కూటమికి ట్రంప్ కార్డుగా నిలుస్తున్నారని అన్నారు.

### గాయపడిన గీత కార్మికుడిని
## పరామర్శించిన గౌడ సంఘం నాయకులు



**నర్సంపేట సెప్టెంబర్ 1 ( సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట పట్టణానికి చెందిన మూల రాజేష్ గౌడ్ తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు పడిపోయాడు. ఈ ప్రమాదంలో రాజేష్ గౌడ్ కు ఎడమ కాలు విరగడం జరిగింది. గాయపడిన రాజేష్ గౌడ్ చికిత్స నిమిత్తం వరంగల్ కు తరలించడం జరిగింది. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రాజేష్ గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, నర్సంపేట పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, తాబేటి లక్ష్మన్ గౌడ్, కాసగాని శివ కుమార్ గౌడ్ తదితరులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తాటి చెట్టు పై నుంచి పడి గాయపడిన రాజేష్ గౌడ్ వివరాలు రాష్ట్ర బీసీ కార్పొరేషన్, అబ్కారీ శాఖకు పంపించడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజేష్ గౌడ్ కుటుంబానికి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం వెంటనే 25 వేల రూపాయలు మంజూరు చేసి ఆదుకోవాలని రమేష్ గౌడ్ తెలిపారు.

### జిల్లా వ్యవసాయ అధికారికి సకాలంలో
## యూరియా సరఫరా చేయాలని వినతిపత్రం

శివంపేట పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, రైతు రక్షణ సమితి నాయకులు



సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివ్వంపేట పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి, మెదక్ జిల్లా రైతు రక్షణ సమితి అధ్యక్షులు యాద గౌడ్, గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్ , రైతుల తరపున యూరియా ఎరువు కొరత సమస్యపై వినతిపత్రం సమర్పించారు. రైతులు ఎరువుల కొరతతో ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించి మండలానికి సరిపడా యూరియాని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేష్ కార్యదర్శి నరేందర్, రమేష్ యాదవ్, శ్రీకాంత్ ,మహేష్ యాదవ్, శివంపేట్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుల మండపాల దర్శనం ప్రత్యేక పూజలు

- మహిళలకు చీరల పంపిణీ - టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





సెప్టెంబర్ 01 సాక్ష్యం న్యూస్ తొర్రూరు ప్రతినిధి తొర్రూరు పట్టణంలోని 14వ వార్డులో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానికంగా ప్రతిష్టించిన పలు వినాయక విగ్రహాలను దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం వార్డులోని మహిళలకు చీరలు అందజేసి వారితో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని ఆమె భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చే "సాక్ష్యం"తెలుగు దినపత్రిక తెలంగాణ జిల్లాల బ్యూరోలు, స్టాపర్లు, నియోజకవర్గ ఇన్చార్జిలు, మండలాల రిపోర్టర్లు, అందరికి సమాచారం ఏమనగా. సెప్టెంబర్ 10 వ తారీఖున మన "సాక్ష్యం" దినపత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. దీంతోపాటు తెలంగాణ, యూత్, జర్నలిస్ట్, ఫెడరేషన్ (టివైజెఎఫ్) యూనియన్ సమావేశం సైతం నిర్వహించడం జరుగుతుంది. కనుక తెలంగాణలోని అన్ని జిల్లాల "సాక్ష్యం" దినపత్రిక సభ్యులు, టివైజెఎఫ్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లాల వారీగా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సెక్రటరీలు సకాలంలో ఈ అత్యవసర సమావేశానికి హాజరు కావాలని సూచించడమైనది. సమయం 12 నుండి 1 వరకు మధ్యాహ్నం భోజనం కూడా కలదు సమావేశం జరుగు చిరునామా తిరుమల శివపురి కాలనీ విల్లా నెంబర్ 116,నియర్ కట్ట మైసమ్మ టెంపుల్ కాప్రా

ఇట్లు

"సాక్ష్యం" దినపత్రిక చీఫ్ ఎడిటర్, (టీవైజెఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు.
సెల్ నెంబర్ :7702152152

### మెట్టుగూడలో గణనాధుని
## దర్శించుకున్న మేకల సారంగపాణి



సికింద్రాబాద్, సెప్టెంబర్ 1 (సాక్ష్యం) సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడలోని శ్రీ బాలగంగాధర్ తిలక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, కంటెస్టడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి నాయకులు కార్యకర్తలతో కలిసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవుడు కుమార్, హనుమంతు, శ్రీనివాస్ కుమార్, అసోసియేషన్ సభ్యులు రవికిషోర్, అనిల్, రాజేష్, ముధిరాజ్, సునీల్, రోహిత్ నగేష్. రోషన్.చందు, బాల.శశాంక్, యోగి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి గణనాధుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం మండప నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు.

## గుండ్లగడ్డ కిష్టబావి గణపతి ఆలయం

మహా అన్నప్రసాద కార్యక్రమానికి విచ్చేసిన డీసీపీ రాజమహేంద్ర నాయక్





జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్: సెప్టెంబర్ 1 జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం వద్ద జరుగుతున్న మహా అన్నప్రసాదం కార్యక్రమం ముఖ్యఅతిథిగా డిసిపి రాజమహేంద్ర నాయక్ వేచేశారు. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో.సోమవారం రోజు అన్న ప్రసాదం చేయడం జరిగింది. అన్నదాతలు, పోకల నర్సింహులు బాల లక్ష్మి వారి కుమారుడు వినయ్ కుమార్ కల్పన. ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది. గణపతి చాలా మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ. కార్యకర్తలు గుదినేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్, దుబాయ్ శీను. గట్టు దామోదర్,గట్టు రమేష్, ప్రవీణ్ కుమార్, శివ కుమార్. లింగమూర్తి , సంతోష్, శంకర్ ప్రసాద్.బాబురావు, సత్తయ్య, గోగికర్ శివాజీ , సిరిమల్లె అనిల్, బొల్లం నరేష్ కట్కూరి రామకృష్ణ, మిట్టు తదితరులు పాల్గొన్నారు,

### క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ
## నిర్వహించిన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్

ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి




సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడాకారులకు టీ షర్ట్స్ (స్పోర్ట్స్ దుస్తులు) కార్యక్రమాని ప్రముఖ సంఘ సేవకులు సేవ రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ క్రీడాకారులకు క్రీడ దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,.బిజిఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ సంఘ సేవ బండారి గంగాధర్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీ షర్ట్స్ స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ నిర్వహించారు.అలాగే ఇలాంటి కార్యక్రమం చేయడంలో ఎంతో సంతోషకరంగా భావించడం జరిగింది.క్రీడాకారులకు ప్రోత్సహిస్తే ఆటలు ఆడి జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో నేషనల్ స్థాయిలో ఆడి గెలిచి మంచి పేరు మీయొక్క తల్లిదండ్రులకు ఈ యొక్క పాఠశాలకు చిరస్థాయిగా ఉండే విధంగా పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టాలని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి అన్నారు .అలాగే మీరు సంపాదించినటువంటి స్వీట్ మెమోరీస్ ఎప్పటికీ ఇలాగే నిలిచిపోయే విధంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలి అంటూ ఆయన ప్రసంగించడం జరిగింది. మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి క్రీడాకారులకు ప్రోత్సహిస్తే మంచి ఆటలు ఆడి మీరు భవిష్యత్తులో చిరస్థాయిగా నిలిచి ఉండే విధంగా మీ యొక్క పాఠశాలకు మీ యొక్క గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలని ఆమె ప్రసంగించడం జరిగింది.పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది కూడా విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మీ యొక్క సహాయ సహకారాలు అందించి వాళ్లను పై స్థాయిలో చేరే విధంగా ప్రోత్సహించి వారికి సహకరించాలని ఆమె ప్రసంగించడం జరిగింది. ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.వేణుగోపాల్ రావు సార్ ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ను మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిన్ రెడ్డి కి స్వాగతం పలుకుతూ ఈ యొక్క పాఠశాల వర్షం పడితే విద్యార్థులు ఉండలేని పరిస్థితికి చేరిందని విన్నపించడం జరిగింది. ఈ యొక్క పాఠశాలకు మీ యొక్క సహాయ సహకారాలు అందించి నూతన భవనాన్ని సాంక్షన్ చేయగలరని విజ్ఞప్తి చేశారు. అతిరథ భగీరథ మహారత నాయకులకు స్వాగతం పలుకుతూ వచ్చినటువంటి ముఖ్య అతిథులకు శాలువాతోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి. ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్. మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్. మాజీ ఎంపిటిసి జంగం వెంకటేష్. కొడకంచి శ్రీనివాస్ గౌడ్.రత్నాపూర్ మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్.ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య. బండారి నగేష్. చిక్కుడు బాలేష్. రామ్మోహన్ రెడ్డి. నవపేట్ అశోక్.బి జి ఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు. అడ్వకేట్ జనుముల గణేష్.బండారి సాయి కిరణ్. మన్నె శ్రీనివాస్. మహేష్.పిల్లుట్ల గ్రామ కమిటీ యూత్ అధ్యక్షుడు పిల్లి నరేష్. ఉన్నత పాఠశాల హెచ్.ఎం.బి. వేణుగోపాలరావు సార్.ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం వేల.. పైలం

- వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలి
- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



సాక్ష్యం న్యూస్,శివంపేట.భారీ వర్షాలతో వరదల కారణంగా మండలంలోని అన్ని గ్రామాలలో చెరువులు నిండుకుండలా తలపిస్తున్నాయని వినాయక నిమజ్జనాల సమయంలో తస్మత్ జాగ్రత్తలు పాటించాలని. శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా కోరారు. వినాయక నిమజ్జన సమయంలో తప్పనిసరిగా పోలీసులు మరియు రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారుల సూచనలు సలహాలు పాటించాలని అన్నారు. మీ గ్రామంలో నిమజ్జనం చేసేటప్పుడు పీఎంజియువసేన సభ్యులు సహకరించాలని, ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

### గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు నేతి కార్ సురేష్ లాల్



సికింద్రాబాద్, సెప్టెంబర్ 1 ( సాక్ష్యం) లాలాపేట్ వినోబా నగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన గణేష్ ఉత్సవాల సందర్భంగా సురేష్ లాల్ నేతికర్ సభ్యుడు ఆర్టీఏ రవాణా తెలంగాణ ప్రభుత్వం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు నరేష్ రోషన్, విశాల్, విరాట్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

### లాలాపేట్ ఇందిరానగర్
### బి కాలనీలో ఘనంగా గణేష్ ఉత్సవాలు



సికింద్రాబాద్, సెప్టెంబర్ 1(సాక్ష్యం)... లాలాపేట్ ఇందిరానగర్ బి కాలనీలో ని వానరసేన ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడు నిత్య పూజలు అందుకుంటున్నాడు. అందులో భాగంగా స్థానికులు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వహకులు రేవంత్, యోగేష్, వేద కుమార్, హర్షిత్, హృతిక్, త్రిలోక్, ఆపిల్, హేమంత్, సంకల్ప్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### రాష్ట్ర విద్యా పాలసీ కమిటీ
## మెంబర్‌గా ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో ఛైర్మన్ సహా మొత్తం ఏడుగురు సభ్యులు ఉన్నారు. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు ఈ కమిటీకి చైర్మన్‌గా ఉన్నారు. సభ్యులుగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ వి.బాలకిష్ట రెడ్డి ఉన్నారు. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ యోగితా రాణా సభ్య కన్వీనర్‌గా ఉన్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020, రాష్ట్ర నిర్దిష్ట విద్యా అవసరాలు, ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ఈ కమిటీ ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించనుంది. తెలంగాణ రైజింగ్ 2047 కోసం మార్గదర్శక పత్రంగా తెలంగాణ విద్యా విధానాన్ని రూపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ జాతీయ విద్యా విధానం నిబంధనలను అధ్యయనం చేయడం, వాటిని తెలంగాణ సందర్భానికి అనుగుణంగా మార్చడం లాంటివి రాష్ట్ర విద్యా పాలసీలో చేర్చుతుంది. ఆవిష్కరణ, వ్యవస్థాపకతలో డిజిటల్ మార్పుపై ప్రత్యేక దృష్టి సారించనుంది. అభివృద్ధి చెందుతున్న ఉద్యోగ మార్కెట్లు, నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలతో విద్యా విధానాన్ని పోటీ పడేలా చేయడం, అకాడమీ, పరిశ్రమల మధ్య పరిశోధన, సహకారాన్ని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సు చేయడం లాంటి వాటి గురించి చర్చిస్తుంది. పాఠశాల, ఉన్నత, సాంకేతిక, వృత్తి, నైపుణ్యం, వృత్తి విద్యలో సంస్కరణలను సూచించడం, సమానత్వం, క్వాలిటీ ఎడ్యుకేషన్ నిర్ధారించడం వంటి సూచనలను కమిటీ చేస్తుంది.

### భాగ్యనగర్ గణేష్ ఉత్సవ
### సమితి ఆధ్వర్యంలో తల్లితండ్రుల పాదపూజ కార్యక్రమం





ఉప్పల్, అక్టోబర్ 1 (సాక్ష్యం) భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ చల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లి తండ్రుల పాద పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రావినూతల శశిదర్,మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శశిదర్ మాట్లాడుతూ మొక్కయి వంగనిది మానై వంగునా అన్నట్లు బాల్యం, విద్యార్థి దశ నుండే సనాతన ధర్మం తల్లితండ్రులు, గురువులు పట్ల భక్తి కలిగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్,నాచారం డివిజన్ కల్చరల్ ఇంచార్జ్ మంజులవాణి, ఇతర కో కన్వీనర్ లు, డివిజన్ కన్వీనర్,కో-కన్వీనర్ లు పాల్గొన్నారు.

### తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు
## నూతన డ్రాయింగ్ డిస్బర్సింగ్ ఆఫీసర్ నియామకం



సెప్టెంబర్ 01 సాక్ష్యం న్యూస్ తొర్రూరు ప్రతినిధి తొర్రూరు పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ సోమవారము డ్రాయింగ్ %డ% డిస్బర్సింగ్ ఆఫీసర్ (డీడీఓ) గా డా, నందన దేవి ని నియమించారు.వారు గతములో కూడా తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో వైద్యాధికారిణిగా సేవలందించినారు వారికి ఈ సందర్భంగా హాస్పిటల్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వర్షా కాలంలో వ్యాధులు ప్రభలించకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ప్రతి రోజు ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తామని నాకిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగపరుస్తానని అన్నారు.



# క్వార్టర్స్ చేరిన అల్కరాజ్, జకోవిచ్, సబలెంకా!

ప్రతిష్ఠాత్మక గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో టాప్ సీడ్ ఆటగాళ్లు కార్లోస్ అల్కరాజ్, నోవాక్ జకోవిచ్, టేలర్ ఫ్రిట్జ్, అరీనా సబలెంకా, జెస్సీకా పెగులా క్వార్టర్ ఫైనల్ చేరారు. జర్మనీ స్టార్, మూడో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌కు మాత్రం బిగ్ షాక్ తగిలింది. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ మూడో రౌండ్ మ్యాచ్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్ 6-4, 6-7(7/9), 4-6, 4-6 తేడాతో 25వ సీడ్ ప్లేయర్ ఫెలిక్స్ అలియాసిమ్(కెనడా) చేతిలో ఓటమిపాలయ్యాడు. తొలి సెట్ గెలిచి శుభారంభం చేసిన జ్వెరెవ్ ఆ తర్వాత తడబడ్డాడు. అనవసర తప్పిదాలతో ప్రత్యర్థికి పుంజుకునే అవకాశం కల్పించాడు. దాంతో వరుసగా మూడు సెట్లు నెగ్గిన అలియాసిమ్.. జ్వెరెవ్‌పై సంచలన విజయాన్నందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అలియాసిమ్ 10 ఏస్‌లతో పాటు 50 విన్నర్లు కొట్టాడు. మరో మ్యాచ్‌లో 7వ సీడ్, సెర్బియా దిగ్గజం నోవాక్ జకోవిచ్ 6-3, 6-3, 6-2 తేడాతో జర్మనీకి చెందిన క్వాలిఫైయర్ జెన్-లెనార్డ్ స్ట్రఫ్‌పై సునాయస విజయాన్నందుకున్నాడు. గంట 50 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో జకోవిచ్ పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. సర్వీస్‌లను సులభంగా గెలుచుకుంటూ ముందుకు సాగాడు. జకోవిచ్ ముఖ్యంగా తన రిటర్న్ గేమ్ మీద ఫోకస్ పెట్టాడు. స్ట్రఫ్ సర్వీస్‌ను చాలాసార్లు బ్రేక్ చేసిన జకోవిచ్.. స్ట్రఫ్‌ను ఏ దశలోనూ కోలుకోనివ్వలేదు. ఇక స్ట్రఫ్ పవర్‌ఫుల్ ఫోర్‌హ్యాండ్, సర్వీస్‌తో జకోవిచ్‌ను ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించినా.. జకోవిచ్ తన డిఫెన్స్, వ్యూహాత్మక షాట్‌లతో వాటిని తిప్పికొట్టాడు. ఈ మ్యాచ్‌లో జకోవిచ్ 6 ఏస్‌లు, 32 విన్నర్లు కొట్టగా.. 2 డబుల్ ఫాల్ట్స్, 15 అనవసర తప్పిదాలు చేశాడు. మరోవైపు స్ట్రఫ్ 10 ఏస్‌లతో పాటు 28 విన్నర్లు కొట్టాడు. 4 డబుల్ ఫాల్ట్స్, 35 అనవసరం తప్పిదాలు చేశాడు. స్పెయిన్ స్టార్, రెండో సీడ్ కార్లోస్ అల్కరాజ్ 7-6 (3), 6-3, 6-4 తేడాతో ఫ్రెంచ్ ప్లేయర్ ఆర్థర్ రిండర్‌క్నెచ్‌పై విజయం సాధించాడు. 2 గంటల 15 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో అల్కరాజ్ మెరుగైన ప్రదర్శన చేశాడు. తొలి సెట్‌లో కొద్దిగా పోటీ ఎదురైనప్పటికీ టై-బ్రేక్‌లో ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. పవర్‌ఫుల్ ఫోర్ హ్యాండ్ షాట్స్‌తో పాటు వేగవంతమైన కదలికలతో ప్రత్యర్థిని నిలవరించాడు. చాలా సునాయసంగా రెండో, మూడో సెట్‌లను గెలుచుకొని మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అల్కరాజ్ 7 ఏస్‌లు, 41 విన్నర్లు కొట్టాడు. 4 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 24 అనవసర తప్పిదాలు చేశాడు. మరో మ్యాచ్‌లో టెలర్ ఫ్రిట్జ్ (4వ సీడ్) 6-4, 6-3, 6-3 తేడాతో టామ్స్ మాచక్‌పై విజయం సాధించి క్వార్టర్‌ఫైనల్స్‌కు అర్హత సాధించాడు.

# రాహుల్ ద్రవిడ్‌ను జట్టు నుండి వెళ్లగొట్టాయి

## ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు

రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి రాహుల్ ద్రవిడ్ తప్పుకోవడంపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఫ్రాంచైజీలో మరింత ఉన్నతమైన పదవిని ఆఫర్ చేసినా ద్రవిడ్ స్వీకరించలేదని రాజస్థాన్ రాయల్స్ చెప్పినా.. నెటిజన్లు నమ్మడం లేదు. ద్రవిడ్ నిర్ణయాలకు ఫ్రాంచైజీ విలువ ఇవ్వకపోవడంతోనే అతను ఈ నిర్ణయం తీసుకున్నాడని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సంజూ శాంసన్‌తో నెలకొన్న విభేదాలు కూడా కారణమని కామెంట్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. రాజస్థాన్ రాయల్స్ జట్టులో నుంచి రాహుల్ ద్రవిడ్‌ను పొమ్మన లేక పొగ బెట్టారని తెలిపాడు. వచ్చే సీజన్ నాటికి కొత్త ఆలోచనలతో రాజస్థాన్ రాయల్స్ సిద్ధమవుతుందని, అందుకు అడ్డుగా ఉన్న రాహుల్ ద్రవిడ్‌కు అత్యున్నత పదవి ఆఫర్ చేసి జట్టుకు దూరం చేయాలనుకున్నదని అభిప్రాయపడ్డాడు. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ద్రవిడ్ వ్యవహారంపై మాట్లాడిన ఏబీడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఫుట్‌బాల్ లీగుల్లో ఆటగాళ్లతో పాటు కోచ్‌లు, మేనేజర్లు కూడా తీవ్ర ఒత్తిడిలో ఉంటారు. అత్యుత్తమ ప్రదర్శనతో ఛాంపియన్‌గా నిలవాలని భావిస్తారు. అలా జరగకపోతే మాత్రం అభిమానుల నుంచి తీవ్ర విమర్శలు వస్తాయి. అలాగే టీమ్‌మేనేజ్‌మెంట్ నుంచి కూడా సూటి పోటీ మాటలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. రాహుల్ ద్రవిడ్ విషయంలో ఏం జరిగిందో తెలియదు. నాకు తెలిసిన సమాచారం ప్రకారం అతనికి వేరే బాధ్యతలు అప్పగించాలని ఫ్రాంచైజీ భావించింది. అయితే అందుకు ద్రవిడ్ అంగీకరించలేదు. అంటే అతన్ని హెడ్ కోచ్ పదవి నుంచి తప్పించాలని రాజస్థాన్ రాయల్స్ భావించింది. వచ్చే సీజన్ నాటికి కొత్త ఆలోచనలతో రావాలని రాజస్థాన్ భావిస్తుందేమో. అందుకోసం తమ కోచింగ్ టీమ్‌లో మార్పులకు శ్రీకారం చుట్టి ఉండొచ్చు. డగౌట్‌కు దూరం కావడం అతనికి ఇష్టం లేకపోవడం కూడా సమస్యగా మారి ఉంటుంది. అసలేం జరిగిందో ఇప్పుడు తెలియకున్నా.. భవిష్యత్తులో తప్పకుండా తెలుస్తుంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ వ్యూహాలు గొప్పగా లేవు. కొన్నిసార్లు మార్పులు కలిసొస్తాయి. కానీ ఈసారి రాజస్థాన్‌కు నష్టమే ఎక్కువ కలిగింది. ఒకరిద్దరిని మారిస్తే ఇబ్బందేమి ఉండదు. కానీ, బల్క్‌గా ఆటగాళ్లను తీసేయడమనేది చాలా ప్రభావం చూపించింది.'అని ఏబీడీ అభిప్రాయపడ్డాడు.



# డివిలియర్స్ టాప్ 5 లిస్ట్‌లో విరాట్‌కు నో ప్లేస్

సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్- టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రికెట్‌లో బెస్ట్ ఫ్రెండ్స్. ఈ ఇద్దరూ అనేక సంవత్సరాలు ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకి కలిసే ఆడారు. వ్యక్తిగతంగానూ ఏబీడీ-విరాట్‌కు మంచి అనుబంధం ఉంది. బహిరంగంగా ఏబీడి ఇప్పటికే అనేకసార్లు విరాట్ ప్రపంచంలో అత్యుత్తమ క్రికెటర్ అని కొనియాడాడు. కానీ తాజాగా తన టాప్ 5 బెస్ట్ క్రికెటర్ల లిస్ట్‌లో మాత్రం విరాట్‌కు స్థానం కల్పించలేదు. తాను చూసిన అత్యుత్తమ క్రికెటర్లలో విరాట్ పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం. మరి ఏబీడి చెప్పిన బెస్ట్ క్రికెటర్లు ఎవరంటే? ఏబీ డివిలియర్స్ అంతర్జాతీయ క్రికెట్‌లో 14ఏళ్లపాటు ఆడాడు. తన కెరీర్ లో అనేకమంది లెజెండ్స్‌తో కలిసి ఆడాడు. అయితే ఏబీడి రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో తన టాప్- 5 క్రికెటర్ల గురించి చెప్పాడు. ఈ జాబితాలో సౌతాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కలీస్, ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ ఆండ్రూ ఫ్లింటాఫ్, ఆసీస్ స్టార్ షేన్ వార్న్, క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్, మహ్మద్ ఆసిఫ్ పేర్లు చెప్పారు. అయితే విరాట్ కోహ్లీ పేరు లేకుండా డివిలియర్స్ తన టాప్- 5



ప్లేయర్ల లిస్ట్ చెప్పేశాడు. ఈ లిస్ట్‌లో విరాట్ కోహ్లీకి అతడు స్థానం కల్పించని విషయాన్ని మర్చిపోయాడు. ఈ విషయాన్ని తర్వాత ఆదిల్ రషీద్ గుర్తు చేయడంతో ఏబీ డివిలియర్స్ సారీ చెప్పాడు. 'జాక్వెస్ కలీస్, ఆండ్రూ ఫ్లింటాఫ్, మహ్మద్ ఆసిఫ్, షేర్ వార్న్, సచిన్ తెందూల్కర్. ముఖ్యంగా తెందూల్కర్ బ్యాటింగ్ చూడ్డానికి చాలా అద్భుతంగా ఉంటుంది. జాక్వెస్ కలీస్ బెస్ట్ ఆల్‌రౌండర్. మహ్మద్ ఆసిఫ్ మంచి పేసర్. అలాగే షేన్‌వార్న్ బౌలింగ్ ఆడటాన్ని నేను బాగా ఆస్వాదిస్తాను. అతడి బౌలింగ్‌లో నేను ఎప్పుడు కూడా ఇబ్బంది పడలేదు. ఆండ్రూ ఫ్లింటాఫ్ గొప్ప ఆటగాడు. అతడు ఎడ్జ్‌బాస్టన్‌లో కలీస్‌కు వేసిన యార్కర్ గ్రేట్. అది నేను చూసిన బంతుల్లో దీ బెస్ట్" అని డివిలియర్స్ అన్నాడు. ఇటీవల ముగిసిన 2025 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో డివిలియర్స్, సౌతాఫ్రికా విజేతగా నిలవడంలో కీలకంగా వ్యవహరించాడు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో ఫైనల్‌లో ఏకంగా సెంచరీతో రఫ్ఫాడించాడు. కేవలం 60 బంతుల్లోనే 120 పరుగులు చేశాడు. ఈ టోర్నీలోనే డివిలియర్స్ మూడో సెంచరీ కావడం గమనార్హం. ఫైనల్‌లో 196 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా 16.5 ఓవర్లలో 9 వికెట్లు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ ఈవెంట్‌లో డివిలియర్స్ అత్యధిక పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు.



# ఫిట్‌నెస్ టెస్టు పాసైన రోహిత్ శర్మ

టీమ్‌ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ, టెస్టు సారథి శుభ్‌మన్ గిల్ ఫిట్‌నెస్ టెస్టు క్లియర్ చేశారు. %దీజజX% బెంగళూరు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తాజాగా నిర్వహించిన ప్రీ-సీజన్ ఫిట్‌నెస్ టెస్టులో రోహిత్, గిల్ పాసయ్యారు. ఈ ఇద్దరితోపాటు యశస్వీ జైస్వాల్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్ కూడా ఫిట్ నెస్ టెస్టులో పాసైనట్లు తెలుస్తోంది. ఈ ఫిట్‌నెస్ టెస్టింగ్‌లో యోయో టెస్టుతోపాటు %ణశూ% స్కాన్ ఫిట్‌నెస్ కూడా పాసయ్యారు. యోయో ఫిట్‌నెస్ కోసం కాగా, %ణశూ% స్కాన్ ఎముకల బలాన్ని పరీక్షిస్తుంది. యోయో సమయంలోనే ఈ పరీక్ష కూడా కంప్లీట్ అయ్యింది. దీంతో ఈ ప్లేయర్లకు 2025 ఆసియా కప్ టోర్నమెంట్‌కు లైన్ క్లియర్ అయ్యింది. రోహిత్, శార్దుల్ ఠాకూర్ మినహా, మిగిలిన ఆటగాళ్లు త్వరలోనే ఆసియా కప్ కోసం దుబాయ్‌కు ప్రయాణం కానున్నారు. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 09న ప్రారంభం కానుంది. ఇక రోహిత్ టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన కారణంగా అతడు మరికొద్ది రోజులు సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌లోనే ఉండనున్నాడు. అయితే, జ్వరం కారణంగా శుభ్‌మన్ గిల్ ఇటీవల దులీప్ ట్రోఫీ నుంచి వైదొలిగాడు. జ్వరం కారణంగా టోర్నీ ప్రారంభానికి ముందే దూరమయ్యాడు. దీంతో గిల్‌కు ఫిట్‌నెస్ పరీక్ష క్లియర్ చేయడం కీలకం అయ్యింది. ఈ క్రమంలోనే తాజాగా ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. ఈ టెస్టు క్లియర్ అవ్వడంతో గిల్ ఆసియా కప్‌లో ఆడనున్నాడు. ఈ టోర్నీలో గిల్ వైస్ కెప్టెన్ హెూదాలో బరిలోకి దిగనున్నాడు.

ఇక జైస్వాల్, వాషింగ్టన్ సుందర్ ఇద్దరు కూడా ఆసియా కప్ టోర్నీలో స్టాండ్ బై ఆటగాళ్ల జాబితాలో ఉన్నారు. వీళ్లు దుబాయ్‌కు వెళ్లనున్నారు. ఇక దులీప్ ట్రోఫీలో సెంట్రల్ జోన్‌తో సెప్టెంబర్ 4న జరగనున్న సెమీఫైనల్లో ఠాకూర్ వెస్ట్ జోన్‌కు నాయకత్వం వహించనున్నాడ్నుమరోవైపు రోహిత్ శర్మ ఇప్పటికే టీ20, టెస్టు ఫార్మాట్లకు గుడ్ బై చెప్పడంతో వన్డేల్లోనే ఆడనున్నాడు. ఈ క్రమంలో భారత్ అక్టోబర్ లో ఆసీస్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో టీమ్‌ఇండియా మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మ బరిలోకి దిగే అవకాశం ఉంది.

ఆసియా కప్‌లో పాల్గొనే భారత జట్టు : సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రానా, రింకూ సింగ్

### 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన

# బాక్సింగ్ మ్యాచ్

## 110 రౌండ్ల పాటు కొనసాగిన అతిపెద్ద ఫైట్

క్రీడా ప్రపంచంలోనే ఎప్పటికీ చెరిగిపోని రికార్డులు కొన్ని ఉంటాయి. అందులో 1893లో న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన బాక్సింగ్ మ్యాచ్ మొదటిస్థానంలో ఉంటుంది. న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన ఆ పోరు బాక్సింగ్ హిస్టరీలో అతిపెద్ద మ్యాచ్‌గా నిలిచిపోయింది. బాక్సింగ్ రింగ్‌లో రెండు లేదా కష్టం మీద మూడు గంటలు బాక్సర్లు ఫైట్ చేస్తారు. కానీ న్యూ ఆర్లియన్స్ మ్యాచ్ మాత్రం ఏకధాటిగా 110 రౌండ్ల పాటు సాగింది. దాదాపు 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌ను ప్రేక్షకులు చాలా ఉత్కంఠతో అలానే చూడసాగారు. ఈ మ్యాచ్‌లో బాక్సింగ్ రింగ్‌లో తలపడ్డది అమెరికాకు చెందిన ఆండీ బోవెన్, చికాగోకు చెందిన జాక్ బర్క్. బోవెన్ అప్పట్లో వరల్డ్ లైట్‌వెయిట్ ఛాంపియన్. అతని శరీర నిర్మాణం చిన్నదే అయినా, తెగింపు, స్టామినా అతని పెద్ద ఆయుధాలు. మరోవైపు బర్క్ ఫాస్ట్ మువ్‌మెంట్స్‌తో ప్రత్యర్థులను అటకెక్కించే స్టైల్ కలిగిన బాక్సర్. మొదట బోవెన్‌కు వేరొక బాక్సర్‌తో పోటీ ఖరారైంది. కానీ ఆ బాక్సర్ తప్పుకోవడంతో బర్క్ రింగ్‌లోకి దిగాడు. ఈ గేమ్‌లో వీరిద్దరు ప్రత్యర్థులుగా మారారు. 1893 ఏప్రిల్ 6న న్యూ ఆర్లియన్స్‌లో ఈ మ్యాచ్ జరిగింది. ప్రారంభంలో ఇరువురూ దూకుడుగా పోరాడారు. కానీ ఒక్కో రౌండ్ గడుస్తుండగా అలసట మొదలైంది. అయినప్పటికీ ఆ జోష్‌లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ఆపలేదు.




ఒకొకటిగా రౌండ్స్ పెంచుకుంటూ చివరికి 110 రౌండ్ల వరకు పోరు హెూరాహెూరీగా సాగింది. అంత సేపు పోరాడిన తర్వాత ఇద్దరికీ నిలబడే శక్తి లేకపోవడంతో, కుర్చీలో కూర్చున్నారు. అదే స్థితిలో మ్యాచ్ ముగిసింది. మొదట నో-కాంటెస్ట్‌గా ప్రకటించగా, తర్వాత ఈ గేమ్ డ్రా గా రికార్డు అయ్యింది. ఈ పోరులో బర్క్ రెండు చేతుల్లో ఎముకలన్నీ విరిగిపోయేంతగా ఆడి గాయపడ్డాడు. ఆరు వారాలపాటు పూర్తిగా బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆ తరువాత కూడా తన బాక్సింగ్ కెరీర్‌ను కొనసాగించాడు. మరోవైపు బోవెన్ మాత్రం తన కెరీర్‌ను కొనసాగించిన నాలుగేళ్లకే కొన్ని కారణాల వల్ల ప్రాణాలు కోల్పోయాడు. 1897లో జార్జ్ లావిగ్నేతో పోటీలో ఒక దెబ్బకు పడిపోయిన బోవెన్ మళ్లీ లేచి నిలబడలేక పోయాడు. జాక్ బర్క్ 1869 జనవరి 1లో చికాగోలో జన్మించాడు. మొత్తం 12 పోటీల్లో 5 విజయాలు సాధించాడు. 1913లో 44 ఏళ్ల వయసులో కన్నుమూశాడు. ఆండీ బోవెన్ - 1867 మే 3న జన్మించిన బోవెన్, 1887లో బాక్సింగ్ రంగంలోకి వచ్చాడు. తొలి 14 పోటీల్లో ఓటమి చూడలేదు. 1890లో వరల్డ్ టైటిల్ గెలుచుకున్నాడు. కానీ 1897లో జరిగిన పోటీలో ప్రాణాలు కోల్పోయాడు. ఇప్పటి బాక్సింగ్‌లో 12 రౌండ్లు అంటేనే చాలా కష్టంగా అనిపిస్తుంది. కానీ ఆ కాలంలో 110 రౌండ్ల వరకు పోరాడటం నిజంగా అద్భుతం. ఈ మ్యాచ్ ఇప్పటికీ బాక్సింగ్ చరిత్రలో లాంగెస్ట్ బాక్సింగ్ రికార్డ్‌గా రికార్డు బుక్‌లో నిలిచిపోయింది.

### భారత్ ఆసియా కప్ 2025 గెలవడం

# దాదాపు ఖాయం

ఐసీసీ మేజర్ టోర్నీల్లో ఒకటైన ఆసియా కప్ ఈ సెప్టెంబర్ 9న ప్రారంభం అవుతుంది. మొదటి మ్యాచ్ ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ మధ్య జరుగుతుంది. టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న షెడ్యూల్ చేశారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తమ తొలి మ్యాచ్‌లో పటిష్ట భారత జట్టును ఢీకొట్టనుంది. గ్రూప్ ఎలో భారత జట్టుతో ఏడాది టీ20 ప్రపంచ కప్ గెలిచింది. మరోవైపు ఆసియా కప్ డిఫెండింగ్ ఛాంపియన్ భారత్. జట్టులో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఉన్నాడు. టీ20లలో ఆసియా కప్ నంబర్-1 బౌలర్ అతడు. అదే సమయంలో, బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ, తిలక్ వర్మ టీ20 బ్యాటర్య ర్యాంకింగ్స్ లో తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. హార్దిక్



పాటు పాకిస్తాన్, ఒమన్, యుఎఈ ఉన్నాయి. ఈసారి 8 జట్లు ఉండటంతో ఆసియా కప్ లో మ్యాచ్‌ల సంఖ్య పెరిగింది. అయితే పాక్ నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ భారత్ ఆసియా కప్ 2025 గెలవడం దాదాపు ఖాయమని భావించడానికి 3 కారణాలు ఉన్నాయి. 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్ అయ్యాడు. గంభీర్ కోచ్‌గా వన్డేలు, టెస్టులు ఎలాగులున్నా టీ20ల్లో మాత్రం టీమిండియా రఫాండించేస్తుంది. ప్రత్యర్థి ఎవరు అని చూడకుండా వరుస విజయాలు అందుకుంది. ఒక యువ టీ20 జట్టును గంభీర్ తయారు చేస్తున్నాడు. టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. టీ20 ప్రపంచ కప్ తర్వాత, భారత క్రికెట్ జట్టు వరుసగా 5 టీ20 సిరీస్‌లను సాధించింది. 2024లో జింబాబ్వే పర్యటన నుంచి ఇప్పటివరకు భారత్ కేవలం 3 మ్యాచ్‌లలో మాత్రమే ఓడిపోయింది. ఈ రికార్డులే ఏడాది నుంచి పొట్టి ఫార్మాట్లో భారత్‌కు తిరుగులేదని నిరూపిస్తున్నాయి. టీ20 ర్యాంకింగ్‌లో భారత్ ప్రస్తుతం నంబర్-1 స్థానంలో ఉంది. గత పాండ్యా ప్రపంచ నంబర్ వన్ టీ20 ఆల్ రౌండర్. జట్టులో సగానికి పైగా టీ20 స్పెషలిస్టులు, వరల్డ్ లో టాప్ 5 ర్యాంకుల్లో ఉన్న ఆటగాళ్లు ఉంటే భారత్ ఆసియా కప్ గెలిచే అవకాశాలు చాలా ఎక్కువ. శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ వంటి టాప్ ఆటగాళ్లను ఎంపిక చేయకపోయినా ప్రపంచంలోని టాప్ ప్లేయింగ్ 11 భారత్ వద్ద ఉంది.

శుభ్‌మన్ గిల్ ఏడాది తరువాత జట్టులోకి వచ్చాడు. గిల్, అభిషేక్ శర్మ రైట్ లెఫ్ట్ కాంబినేషన్ ఓపెనింగ్ చేస్తే, ఆ తర్వాత తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వంటి హిట్టర్స్ ఉన్నారు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ లాంటి ఆల్ రౌండర్లు ఉన్నారు. బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా కీలకం కానున్నాడు. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా వంటి టాలెంటెడ్ ప్లేయర్లు ఉన్నారు. వారితో పాటు స్పిన్ విభాగంలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఉన్నారు. ఈ ఇద్దరూ ఏ క్షణంలోనైనా మ్యాచ్‌ను మలుపు తిప్పగలరు. ఈ ఆటగాళ్లతో బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్ తయారు చేయవచ్చు. ఆసియా కప్ లాంటి టోర్నీలో భారత్ ఎప్పటికీ టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుంది.

# లలిత్ మోదీపై హర్భజన్ సింగ్ ఫైర్!

ఐపీఎల్ మాజీ ఛైర్మెన్ లలిత్ మోదీపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 18 ఏళ్ల క్రితం జరిగిన ఘటనను మళ్లీ ఎందుకు గుర్తు చేస్తున్నారని ప్రశ్నించాడు. దీని వెనుక స్వార్థపూరిత ఉద్దేశం ఉండవచ్చని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ అరంగేట్ర సీజన్(2008)లో మాజీ పేసర్ శ్రీశాంత్, హర్భజన్ సింగ్ మధ్య చోటు చేసుకున్న చెంపదెబ్బ ఘటనకు సంబంధించిన వీడియోను లలిత్ మోదీ తాజాగా విడుదల చేశాడు. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న లలిత్ మోదీ.. 18 ఏళ్ల సీక్రెట్‌గా ఉన్న వీడియోను బయటపెట్టాడు. ఐపీఎల్ టోర్నీ భవిష్యత్తు నేపథ్యంలో ఈ వీడియోను బయటకు రాకుండా చేయాలని అప్పట్లో నిర్ణయించారు. కానీ లలిత్ మోదీ తాజాగా వెలుగులోకి తేవడంతో ఈ వీడియో వైరల్‌గా మారింది. శ్రీశాంత్ చెంపపై హర్భజన్ సింగ్ కొట్టడం ఈ వీడియోలో స్పష్టంగా కనిపించింది. తాజాగా ఈ వీడియోపై



స్పందించిన హర్భజన్ సింగ్.. మరిచిపోయిన ఘటనను మళ్లీ గుర్తు చేయాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించాడు. 'ఈ వీడియో లీకైన విధానం తప్పు. ఇలా చేయాల్సింది కాదు. దీని వెనుక వారి స్వార్థపూరిత ఉద్దేశం ఉంది. 18 ఏళ్ల క్రితం జరిగిన ఆ ఘటనను అంతా మర్చిపోయారు. కానీ మళ్ళీ గుర్తు చేసే ప్రయత్నం చేశారు. ఆ ఘటన గురించి తలుచుకుంటే నాకు బాధగా ఉంటుంది. ఆటగాళ్లు భావోద్వేగాలకు గురవ్వడం సహజం. కొన్నిసార్లు పొరపాట్లు జరుగుతుంటాయి. అయితే ఆ రోజు నేను అలా ప్రవర్తించాల్సింది కాదు. ఇప్పటికీ ఆ ఘటన పట్ల నేను సిగ్గుపడుతున్నాను. నేను ఘోర తప్పిదం చేశాను. మనుషులన్నప్పుడు తప్పులు చేయడం సహజం. అందులో నేను ఒకటి చేశాను. ఇలాంటి పొరపాట్లు మళ్లీ చేయకుండా చూసుకోవాలని ఆ గణేశుడిని కోరుకున్నాను.'అని హర్భజన్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.



# యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ను "లిటిల్ హార్ట్స్" మూవీ బాగా ఆకట్టుకుంటుంది

## – డిస్ట్రిబ్యూటర్స్ బన్నీవాస్, వంశీ నందిపాటి

"90s మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90s మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ షేర్ చేసుకున్నారు బన్నీ వాస్, వంశీ నందిపాటి

ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ బన్నీ వాస్ మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" మూవీ బాగుందని వంశీ నందిపాటి చెప్పాడు. ఆ తర్వాత ఆదిత్య హాసన్ వచ్చి మూవీ గురించి వివరించాడు. సినిమా చూశాను చాలా బాగుంది. వంశీ చెప్పింది కూడా ఈ మూవీ గురించే కదా అనుకున్నాను. కంటెంట్ బాగుంది. థియేట్రికల్ గా రిలీజ్ చేద్దామని ఫిక్స్ అయ్యి, మనం చేస్తున్నామని వంశీకి చెప్పాను. క్రియేటివ్ పరంగా మేము ఇన్వాల్వ్ కాలేదు. నాకు అనిపించిన సజెషన్స్ చెప్పాను. మొత్తం వాళ్లే చేసుకున్నారు. ఇందులో నటించిన వాళ్లు కొత్తవాళ్లు లేదా ఓటీటీలో ఎక్కువ పరిచయమైనవాళ్లు. కాబట్టి ఓపెనింగ్స్ నెమ్మదిగానే ప్రారంభమవుతాయని అనుకుంటున్నాం, అయితే మ్యాట్నీ, ఫస్ట్ షో నుంచి కలెక్షన్స్ పికప్ అవుతాయనే నమ్మకం ఉంది. ఈ డేట్ తప్పితే మాకు మరో డేట్ సరైనది లేదు. 12న సినిమాలు వస్తున్నాయి. "లిటిల్ హార్ట్స్" బాగుందనే టాక్ తో ఆ వీక్ సస్టెయిన్ అయితే బెటర్ రన్ కు వెళ్తుంది. మేము 19కి వద్దామంటే ఆ తర్వాత వీక్ ఓజీ ఉంది. యూత్ కంటెంట్ తో మంచి ఎంటర్ టైన్ మెంట్ తో "లిటిల్ హార్ట్స్" ఉంటుంది. ఎక్కడా అశ్లీలత ఉండదు. ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేయొచ్చు. హిందీ, మలయాళ చిత్రాలకు థియేట్రికల్ గా ఉన్న అడ్వాంటేజ్ మనకు లేదు. మనం నాలుగు వారాల్లోనే ఓటీటీకి సినిమాను ఇచ్చేస్తున్నాం. మనం థియేటర్ కు చేసిన ప్రమోషన్ ఓటీటీకి పనికొస్తోంది. సినిమాలకు ప్రేక్షకులు రావాలని మనం డిమాండ్ చేయడంలో అర్థం లేదు. సినిమా బాగుంటే వాళ్లే వస్తారు. ఇది మన బిజినెస్. మల్టీప్లెక్స్ లో ఫుడ్ రేట్స్ ఎక్కువగా ఉన్నాయనేది నిజమే. సినిమా బాగుంటే ప్రేక్షకుడు ఆ ఖర్చు భరించేందుకు సిద్ధంగా ఉన్నాడు. మంచి సినిమా చూశామనే ఫీల్ లో ఫ్యామిలీ కోసం ఖర్చు పెడతాడు. చిన్న చిత్రాలకు టికెట్ రేట్స్ 150 పెడితే బాగుంటుంది. అయితే ఈవారం రిలీజయ్యే సినిమాల్లో మా ఒక్క చిత్రానికే టికెట్ రేట్స్ తగ్గించడంలో సమస్యలు వస్తాయి. మిగతా సినిమాకు వాళ్లు 200 రేట్ పెట్టమని అంటారు. ప్రాక్టికల్ గా ఉన్న ఇబ్బందులు ఇవి. "లిటిల్ హార్ట్స్" కంటెంట్ బాగుంది. ఇలాంటి మూవీ నాలుగైదేళ్ల కిందట వచ్చి ఉంటే థియేటర్స్ లో కుమ్మేసేది. ఈ రెండు మూడు వారాల్లో కూడా యూత్ ఓరియెంటెడ్ ఫన్ మూవీ రావడం లేదు. సో అది మాకు అడ్వాంటేజ్ అవుతుందని ఆశిస్తున్నాం. ఫైనల్ కాపీ చూశాను, ప్రేక్షకులు బాగా నవ్వుకుంటారు. కాత్యాయని నన్ను లవ్ చేయి అనే సాంగ్ మాత్రం మంచి మీమ్ కంటెంట్ అవుతుంది. 16 నుంచి 20 ఏళ్ల యూత్ కు ఈ సినిమా బాగా నచ్చుతుంది. 90's ఫ్యామిలీ మిడిల్ క్లాస్ బయోపిక్ లో స్కూల్ బ్యాక్ డ్రాప్ అయితే, ఇందులో ఇంటర్, ఎంసెట్ ఎగ్జామ్స్ బ్యాక్ డ్రాప్ ఉంటుంది. హీరో మౌళి చేసిన అఖిల్ క్యారెక్టర్ ఎలాంటి ఇబ్బందుల్లో అయినా ఫన్ గా బిహేవ్ చేస్తుంటాడు. "లిటిల్ హార్ట్స్" ఫ్యామిలీలో జరిగే కథ కంటే ఎక్కువగా ఎంసెట్ కోచింగ్ సెంటర్, వాళ్ల చదువులు, ప్రేమలో పడే ఆకర్షణలు..వీటి చుట్టూ సాగుతుంది. కంటెంట్ బాగున్న సినిమాలే డిస్ట్రిబ్యూట్ చేస్తాం. అవి ఆదరణ పొందని సందర్భాలూ రావొచ్చు. అన్నీ తీసుకోగలగాలి. గత వారం మేమొక సినిమా చేశాం. అది ఓటీటీకి పనికొస్తుందనే ప్రచారం చేశాం. ఇప్పుడు 90



థియేటర్స్ లో రిలీజైతే తప్ప ఓటీటీ వాల్లు కన్సిడర్ చేయడం లేదు. ఐదు షోస్ వేయాలనే రూల్ ప్రభుత్వం నుంచి ఉంది కానీ ఎవరూ పాటించడం లేదు. ఇక్కడ రూల్స్ ఎన్నో ఉంటాయి. కానీ చివరకు పాటించడమే అసాధ్యం. కరోనా టైమ్ నుంచి కంటెంట్ లో చాలా మార్పులు వచ్చాయి. ప్రచారం చేయాల్సిన తీరులోనూ మార్పులు వచ్చాయి. గతంలో పద్ధతులు ఇప్పుడు ఉపయోగపడటం లేదు. ట్రైలర్ నచ్చితేనే ప్రేక్షకులు సినిమా పట్ల ఆసక్తి చూపిస్తున్నారు. మా సంస్థ నుంచి మిత్రమండలి సినిమాను అక్టోబర్ 16న దీపావళి సందర్భంగా రిలీజ్ చేయబోతున్నాం.

నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" సినిమా 80 పర్సెంట్ పూర్తై, పోస్ట్ ప్రొడక్షన్ స్టేజ్ లో మేము డిస్ట్రిబ్యూషన్ తీసుకున్నాం. ఒక ఆడియెన్ గా మాకు అనిపించినవి సజెషన్స్ చెప్పాం. "లిటిల్ హార్ట్స్" సినిమాను మేము చూస్తున్నప్పుడు ఇది థియేట్రికల్ కంటెంట్ , థియేటర్స్ లో బ్లాస్ట్ అవుతుంది అనిపించింది. బన్నీ వాస్ గారు తన బ్యానర్ నుంచి తీసుకొస్తున్న ఫస్ట్ మూవీ ఇది. యంగ్ టీమ్ ఈ చిత్రానికి పనిచేశారు. వాళ్ల ఎనర్జీ అంతా స్క్రీన్ మీద రిఫ్లెక్ట్ అవుతుందని నమ్ముతున్నాం. ఈటీవీ విన్ వారు తీసుకొస్తున్న కంటెంట్ చాలా బాగుంటుంది. మన చిన్నప్పటి మెమెరీస్ గుర్తు చేసేలా వాళ్ల మూవీస్, సిరీస్ లు ఉంటాయి. "90s మిడిల్ క్లాస్ బయోపిక్" స్కూల్ జ్ఞాపకాలను, ఎయిర్ అనే సిరీస్ తో కాలేజ్ డేస్ ను గుర్తుచేశారు. ఇప్పుడు లిటిల్ హార్ట్స్ తో కాలేజ్ అయ్యాక ఒక అమ్మాయికి ప్రపోజ్ చేసిన అబ్బాయి తన లవ్ సక్సెస్ చేసుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేశాడు అనేది ఎంటర్ టైన్ చేస్తుంది. కంటెంట్ అనేది మారుతోంది. మేము పొలిమేర చేసినప్పటికి ఇప్పటికి కూడా కంటెంట్ వైజ్ చాలా మార్పులు వచ్చాయి. ప్రేక్షకుల అభిరుచిలో కూడా మార్పు వచ్చింది. దానికి తగినట్లే ప్రొడ్యూసర్స్ మారాల్సిఉంది. ఈ నెల 3వ తేదీన ఈ చిత్రానికి స్టూడెంట్స్ కోసం హైదరాబాద్, వైజాగ్, విజయవాడలో స్పెషల్ షోస్ ప్లాన్ చేస్తున్నాం. 4న పెయిడ్ ప్రీమియర్స్ వేస్తున్నాం. దాదాపు 170 థియేటర్స్ లో రిలీజ్ చేస్తున్నాం.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'ఉస్తాద్ భగత్ సింగ్' నుండి అద్భుతమైన పోస్టర్ విడుదల

**పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. 'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవన్ కళ్యాణ్-హరీష్ శంకర్ కలయికలో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి.**

పవన్ కళ్యాణ్ పుట్టినరోజు(సెప్టెంబర్ 2) సందర్భంగా తాజాగా ఈ చిత్రం నుండి ప్రత్యేక పోస్టర్ ను విడుదల చేశారు. త్రీ పీస్ సూట్ మరియు టోపీతో పూర్తిగా నల్లటి దుస్తులు ధరించి పవన్ కళ్యాణ్ చాలా అందంగా కనిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ తన ప్రత్యేకమైన స్టైల్ మరియు స్వాగ్ కు ప్రసిద్ధి చెందారు. తాజాగా విడుదలైన ఈ పోస్టర్ దానిని మరో స్థాయికి తీసుకెళుతుంది. తన సినిమాలలో హీరోలను అద్భుతంగా చూపించడంలో పేరుగాంచిన హరీష్ శంకర్.. పవన్ కళ్యాణ్ కోసం తనలోని అభిమానిని బయటకు తీసుకువచ్చి, 'ఉస్తాద్ భగత్ సింగ్'లోని ఓ పాట స్టిల్‌తో అభిమానులందరికీ మరిచిపోలేని పుట్టినరోజు విందును ఇచ్చారు. అభిమానులు మరియు ప్రేక్షకుల నాడి మరెవరికీ తెలియనంతగా తనకు తెలుసని, ఈ పోస్టర్ తో మరోసారి నిరూపించారు హరీష్ శంకర్.

సెప్టెంబర్ 6న ఈ సినిమా కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు చిత్రీకరణలో పాల్గొంటారు. రాబోయే షెడ్యూల్‌తో టాకీ భాగం దాదాపు పూర్తవుతుంది.

'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు.. మాస్ ప్రేక్షకులు, యాక్షన్ ప్రియులు మెచ్చేలా ఈ చిత్రం ఉంటుందని నిర్మాతలు హామీ ఇచ్చారు.

ఈ చిత్రంలో శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. పార్థిబన్, కె.ఎస్. రవికుమార్ తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాకి అత్యున్నత స్థాయి సాంకేతిక బృందం పనిచేస్తోంది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్-లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. అయనంక బోస్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తుండగా, నీతా లుల్లా కాస్ట్యూమ్స్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. కె. దశరథ్, రమేష్ రెడ్డి కథనం రాయగా, ప్రవీణ్ వర్మ మరియు చంద్రమోహన్ రచనా సహకారం అందిస్తున్నారు. కళా దర్శకుడిగా ఆనంద్ సాయి వ్యవహరిస్తున్నారు.



# సెప్టెంబర్ 12న తెలుగులో లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా ఎ.రాజు నాయక్ విడుదల చేస్తున్న అథర్వా మురళి నటించిన గ్రిప్పింగ్ యాక్షన్ థ్రిల్లర్ 'టన్నెల్'

**కోలీవుడ్ హీరో అథర్వా మురళీ ఖాకీ చొక్కా వేసుకున్నా.. క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకున్నా బ్లాక్ బస్టర్ పక్కా. ఈ క్రమంలో అథర్వా మరోసారి తనకు కలిసి వచ్చిన యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్ జానర్‌లో 'టన్నెల్' అనే మూవీని చేశారు. రవీంద్ర మాధవ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో లావణ్య త్రిపాఠి కథానాయికగా నటించారు. అశ్విన్ కాకుమాను విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 12న థియేటర్లలోకి రానుంది. ఈ మూవీని తెలుగులోకి ఎ.రాజు నాయక్ లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా విడుదల చేస్తున్నారు.**

ఇప్పటికే తమిళనాడులో ఈ ట్రైలర్ సెన్సేషన్‌గా మారింది. ఇందులో అథర్వా మురళీ పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తున్నారు. క్రూరమైన హత్యలు, వాటి వెనుకున్న సైకోని పట్టుకునేందుకు పోలీస్ ఆఫీసర్ ఏం చేశాడు? సమాజాన్నే తన కుటుంబం అనుకునే పోలీస్ చివరకు ఆ సైకోని పట్టుకున్నారా? లేదా? అన్న అంశాలతో ఆసక్తికరంగా, గ్రిప్పింగ్, అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్‌లతో ట్రైలర్‌ను కట్ చేశారు.

జస్టిన్ ప్రభాకరన్ ఈ మూవీకి సంగీతాన్ని అందించారు. శక్తి శరవణన్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేశారు. కలైవానన్ ఈ సినిమాకు ఎడిటర్. తెలుగు వెర్షన్ ప్రమోషన్లు త్వరలో ప్రారంభం కానున్నాయి. అతి త్వరలోనే తెలుగు వర్షెన్ ట్రైలర్‌ను కూడా రిలీజ్ చేసి ఇక్కడా అంచనాలు పెంచనున్నారు. ఇక అథర్వా మురళీ సైతం తెలుగు ప్రమోషన్స్‌లో సందడి చేయబోతోన్నారు.

# దీపావళికి నవ్వుల టపాసులు పేల్చనున్న 'మిత్ర మండలి'

## అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా భారీ విడుదల

పండుగ నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. ప్రేక్షకులు థియేటర్లలో నవ్వులతో నిండిన దీపావళి పండుగను జరుపుకునేలా.. 'మిత్ర మండలి' చిత్రాన్ని అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయనున్నట్లు తాజాగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.



టీజర్‌తో ఆసక్తిని రేకెత్తించి, రెండు చార్ట్‌బస్టర్ పాటలతో అభిమానులను అలరించిన తర్వాత, నిర్మాతలు ఇప్పుడు ఆకట్టుకునే విడుదల తేదీ పోస్టర్‌తో పాటు ఒక వినోదభరిత మైన ప్రకటన వీడియోను ఆవిష్కరించారు. బాణసంచా కాల్చడం మరియు గ్యాంగ్ యొక్క ఉత్సాహభరితమైన శక్తితో నిండిన ఈ పోస్టర్ పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది. ఇక ప్రకటన వీడియో అయితే నవ్వులు పూయిస్తూ సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతోంది. ప్రేక్షకులకు ఎంతగానో ఎదురుచూస్తున్న నవ్వుల పండుగకు నమూనా అన్నట్టుగా ఈ వీడియో ఉంది.

ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ స్థాపించిన నిర్మాణ సంస్థ బి.వి. వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'మిత్ర మండలి' చిత్రం హాస్యం, రహస్యం, యవ్వన శక్తి మిశ్రమంగా ప్రేక్షకులకు అపరిమిత వినోదాన్ని అందించడానికి సిద్ధమవుతోంది. నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ఎన్.ఎం., విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. వీరు వెండితెరపై నవ్వుల టపాసులు పేల్చబోతున్నారు.

అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ చిత్రానికి సహ నిర్మాతగా సోమరాజు పెన్మెత్స వ్యవహరిస్తున్నారు.

'మిత్ర మండలి'కి అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రాహకుడిగా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్ గా పీకే, కళా దర్శకుడిగా గాంధీ నడికుడికర్, కాస్ట్యూమ్ డిజైనర్‌గా శిల్పా టంగుటూరు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా రాజీవ్ కుమార్ రామా వ్యవహరిస్తున్నారు.

ప్రీ–లుక్ పోస్టర్ నుండి టైటిల్ ప్రకటన, టీజర్, పాటలు వరకు.. 'మిత్ర మండలి' నుండి విడుదలైన ప్రతిదీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలు ఏర్పడేలా చేసింది. ఇక ఇప్పుడు దీపావళి కానుకగా అక్టోబర్ 16న ఈ చిత్రం థియేటర్లలో అడుగు పెట్టనుందని తెలుపుతూ విడుదల చేసిన పోస్టర్, వీడియో కూడా మెప్పించి అంచనాలను రెట్టింపు చేశాయి.

'మిత్ర మండలి' అనేది స్నేహం ప్రధానంగా నడిచే కథ. బాధలన్నీ మర్చిపోయి, థియేటర్లలో మనస్ఫూర్తిగా నవ్వుకునేలా ఈ సినిమా ఉంటుందని చిత్ర బృందం తెలిపింది.

ఈ దీపావళికి వెండితెరపై సరదా, గందరగోళం మరియు స్నేహం యొక్క పటాకును చూడటానికి సిద్ధంగా ఉండండి. ఎందుకంటే 'మిత్ర మండలి' చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఫన్ బాంబ్ లాగా విజృంభించడానికి వస్తోంది.

# యూత్‌ను ఆకట్టుకునేలా 'ప్రెట్టీ ప్రెట్టీ' అంటూ సాగే లవ్ సాంగ్ విడుదల చేసిన 'బ్యూటీ' చిత్రయూనిట్

యూత్ ఫుల్ లవ్ స్టోరీస్‌కి ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. ఇక అందమైన ప్రేమ కథకు, ఫ్యామిలీ ఎమోషన్‌ను జోడిస్తూ తీసే చిత్రాలకు తిరుగులేని విజయం దక్కుతుంటుంది. ఈ క్రమంలో జీ స్టూడియోస్, మారుతీ టీం ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'బ్యూటీ'. అలాంటి 'బ్యూటీ' చిత్రం నుంచి ఇప్పటికే వదిలిన గ్లింప్స్, మోషన్ పోస్టర్, పాటలు, టీజర్ ఇలా అన్నీ హైలెట్ అయ్యాయి. ఇక తాజాగా 'ప్రెట్టీ ప్రెట్టీ' అంటూ ఓ ప్రేమ గీతాన్ని విడుదల చేశారు. విజయ బుల్గానిన్ ఇచ్చిన సూథింగ్ బాణీకి సనారే రాసిన లిరిక్స్ ఎంతో ట్రెండీగా ఉన్నాయి. ఇక ఇటీవలె జాతీయ అవార్డు అందుకున్న పీవీఎన్ఎస్ రోహిత్ పాడిన ఈ పాట ఇట్టే మనసుని తాకేలా ఉంది. ఈ లిరికల్ వీడియోని చూస్తుంటే హీరో హీరోయిన్ల కెమిస్ట్రీ, స్కూటీ చుట్టూ ఈ కథ తిరిగే విధానం అన్నీ కూడా ఆడియెన్స్‌ని కట్టి పడేసేలా ఉన్నాయి. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించిన ఈ మూవీకి విజయపాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ సినిమాకు 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వహిస్తున్నారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. సెప్టెంబర్ 19న చిత్రాన్ని విడుదల చేయబోతోన్నట్టుగా టీం ఆల్రెడీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌ను మరింత పెంచింది. ఈ మేరకు 'బ్యూటీ' నుంచి 'ప్రెట్టీ ప్రెట్టీ' అంటూ క్యాచీగా సాగే లవ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో అంకిత్ కొయ్య, నీలఖి, నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా వంటి వారు నటించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా శ్రీ సాయి కుమార్ దారా, ఆర్ట్ డైరెక్టర్ గా బేబీ సురేష్ భీమగాని, ఎడిటర్ గా ఎస్‌బి ఉద్ధవ్ పని చేశారు. ఈ సినిమాకు బి.ఎస్.రావు ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యాయి. సెప్టెంబర్ 19న ఈ మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756